

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 160 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 07, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కసాయి మూకలపై కేసు నమోదు




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశ ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి పుట్టినదే జై భీమ్ సంస్థ అని అలాంటి సంస్థను నడిపిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందంటూ జై భీమ్ సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ గర్వపడ్డారు. యువత మానవ జీవనం మునగడపై రాజకీయ నాయకులు విషాన్ని నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో మహిళలను తల్లులను అక్కలను చెల్లెలను సతీమణులను ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టడం ఏ ధర్మంలో ఉందో సోషల్ మీడియాలో ఫోన్ మాధ్యమాల్లో బహిరంగంగా బూతులు తిడుతున్న మతోన్మాద శక్తులు తెలియజేయాలన్నారు. భారత్ మాతాకీ జై అంటూ మహిళలను బూతులు తిట్టే సంస్కృతికి దిగజారిన మనుషులను ఏమనాలో సమాజమే తెలుసుకోవాలన్నారు. జై భీమ్ టీవీని జై భీమ్ పత్రికను నిర్మించి

- మిగతా 2లో..

చట్ట విరుద్ధమైన చర్యలకు ం పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

కుటుంబ సభ్యుల్లోని మహిళలను టార్గెట్ చేస్తూ మాట్లాడితే ఇదే గతి పడుతుంది

రాజ్యాంగం జర్నలిస్టులకు కల్పించిన హక్కు ప్రశ్నించడం

తప్పు తాగి ఏది పడితే అది మాట్లాడుతాం అంటే చర్యలు కఠినంగా ఉంటాయి

బూతులు తిట్టే వ్యక్తులు వారం రోజులు వార్తలు రాస్తే జర్నలిజం విలువ తెలుస్తుంది

జై భీమ్ నినాదం దేశ ప్రజల హక్కుల కోసం

అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ ప్రశ్నించడమే జై భీమ్ హక్కు

అది పీఎం ఐనా సీఎంలు ఐనా కేంద్ర మంత్రులైన, రాష్ట్రమంత్రులైనా,మినహాయింపు ఉండదుద : డాక్టర్ బరిగెల శివ

## కష్టకాలంలో కార్మికుల సమ్మెలు

అర్థాంతరంగా సమ్మె సైరన్లు

ఆర్టీసీ సమ్మె విరమణ జేపీసీ నాయకులు

ప్రభుత్వంతో జరిపిన చర్చలు పూర్తి సఫలం వెల్లడించిన ఆర్టీసీ జేపీసీ నాయకులు

కార్మికులారా ప్రభుత్వంతో కలిసిరండి

కష్ట కాలంలో ప్రభుత్వానికి అండగా నిలవండి

ఆర్థిక అభివృద్ధి జరిగాక మొదట లబ్ధి చేకూర్చబడేది కార్మికులకే

అభివృద్ధి పథంలో కొనసాగుతున్న ఆర్టీసీ సంస్థపై కుట్రలు పన్నుతున్నది ఎవరు

ఆశా వర్కర్లు విద్యుత్ సిబ్బంది హరిగోశపడుతున్నారు

ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో మదనపడుతున్నారు

రాష్ట్ర ఆర్థిక వనరులను అభివృద్ధిపరిచే మార్గం చూడండి

అప్పుల రాష్ట్రంపై అన్ని వైపులా దాడులు

మధ్యస్థ ఉద్యమాలు కుట్రలో భాగాలేనా

అత్యవసర పరిస్థితుల్లో ఉద్యమాలు చేయాలి కానీ అర్థాంతరంగా కాదు

ఆర్టీసీ కార్మికులను రిక్వెస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి మనసు గొప్పది

రెచ్చగొట్టకుండా ఆర్టీసీ కార్మికులను శాంతింపజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ : డాక్టర్ బరిగెల శివ

3



## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు**

**ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు**

**న్యూఢిల్లీ,మే6(జై భీమ్ న్యూస్):**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖాండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది.



## కారును ఢీకొన్న ట్రాక్టర్

**8మంది దుర్మరణం**

పాట్నా,మే6(జై భీమ్ న్యూస్): బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కతిహార్ జిల్లాలో కారు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, ఇద్దరు గాయపడ్డారని పోలీసులు మంగళవారం తెలిపారు. సోమవారం మధ్య రాత్రి బాధితులు పెళ్లి నుంచి తిరిగి వస్తుండగా సమేలి బ్లాక్ ఆఫీస్ సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులందరూ సుపాల్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు. సమేలి బ్లాక్ ఆఫీస్ సమీపంలోని ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను వారు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో అందరూ పురుషులే ఉన్నారని కతిహార్ ఎస్పీ వైభవ్ శర్మ తెలిపారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపామని, ఈ సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు.



## దేవాలయాల్లో వరుస ఘటనలు

**భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు**

**అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,మే6(జై భీమ్ న్యూస్):**

ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.

# 500 మంది నారీమణులచే భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ఏడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గం. 04-00లకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన తర్వాత అమ్మవారికి బలి ఉత్సవం నిర్వహించారు. మంగళవారం ఉభయదాతలైన హనుమకొండ నాయీబ్రాహ్మణ సంఘం వారి ఆహ్వానం మేరకు అనేక మంది నాయీ బ్రాహ్మణులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి పట్టుబట్టలు, పూలు, పండ్లు అన్నీ శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదమంత్రాలతో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞ గైకొని స్నపనమండపంలోకి వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం 500 మంది నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడింది. ఆ తర్వాత గ్రహమఖం, దుర్గాహెరీమం, లక్ష్మి హెరీమాదులు జరుపబడ్డాయి. అటుపిమ్మట అమ్మవారికి అమ్మవారికి బలిఉత్సవం జరిగినది. మంగళవారం నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగవెల్లి సరేష్ ఆధ్వర్యమున మంగళవారం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయానికి విచ్చేసిన సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఎ నాయిని రాజేందర్ రెడ్డి, అతిథులుగా సూర్యపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు డా. బండారు జగదీష్బాబు, గౌరవ సలహాదారులు తూముల సాంబయ్య, డా. జీవనాథ్, కమిటీ సభ్యులు కురిమిల్ల రమేష్, రాముల రమేష్, రాముల నరేందర్, జగన్, సురేష్, శివ, సతీష్, మధుసూదన్, వివిధ జిల్లాల నుండి అనేక మంది నాయీబ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లని త్రాగునీరు, అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈఓ శేషభారతి పర్యవేక్షించారు. సాయంకాలం అమ్మవారికి అర్చనాదులు, సాయం ఔపాసన, దీక్షా హెరీమం, బలిహరణ జరుపబడిన అనంతరం అమ్మవారిని భద్రకాళి మహాత్రిపుర సుందరిగా అలంకరించి రథసేవ జరిపారు. ఈ రథసేవలో వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఆహ్లాదకరమైన ప్రకృతి సిద్ధమైన వాతావరణంలో అమ్మవారి గుడిలో ఈ రథసేవ జరుగుతున్నంత సేపు భద్రకాళి శరణం మమ అనే నామ స్మరణతో దేవాలయ ప్రాంగణమంతా మారుమోగింది.



# అమెరికాలో పడవ ప్రమాదం..

శాన్ ఫ్రాన్సిస్కో: అమెరికాలోని శాన్ డియాగో తీరంలో పడవ ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున టోరీ పైన్స్ స్టేట్ బీచ్ సమీపంలో పడవ బోల్తా పడటంతో ముగ్గురు మరణించగా, ఓ భారతీయ కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు గల్లంతయ్యారు. ఈ ఘటనపై శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ విచారం వ్యక్తం చేసింది. భారత కాన్సులేట్ జనరల్ ప్రకారం.. బాధితుల్లో ఒక భారతీయ కుటుంబం కూడా ఉంది. ఇద్దరు భారతీయ పిల్లలు ఇప్పటికీ కనిపించకుండా పోయారు. వారి తల్లిదండ్రులు లా జోల్లాలోని స్క్రిప్స్ మెమోరియల్ హాస్పిటల్‌లో వైద్య చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని కుటుంబానికి అవసరమైన అన్ని సహాయాన్ని అందిస్తున్నామని కాన్సులేట్ %శ%లో వెల్లడించింది. కాగా, ఈ సంఘటనలో నలుగురు గాయపడినట్లు సమాచారం. మిస్సైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, పడవ బోల్తా పడటానికి గల కారణం ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాక్ సై అంటే సై
# శక్తివంతమైన ఫతా క్షిపణి ప్రయోగం

ఇస్లామాబాద్ : భారత్‌తో కయ్యానికి పాకిస్థాన్ పెద్ద ఎత్తున కాలు దువ్వుతోంది. సోమవారం పాకిస్థాన్ తమ అత్యంత కీలకమైన ఫతా శ్రేణి క్షిపణిని ప్రయోగాత్మకంగా విజయవంతంగా పరీక్షించింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ అధికారిక సమాచార సంస్థ ఐఎస్‌పిఆర్ ఓ ప్రకటనలో తెలిపింది. పహల్గాం ఉగ్రదాడుల తరువాతి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇక ఏ క్షణంలో అయినా యుద్ధం అనే రీతిలో పరస్పర కవ్వింపు చర్యలతో వాతావరణం వేడెక్కింది. ఇందులో భాగంగానే ఫతా క్షిపణి పరీక్ష జరిగింది. ఇండస్ పేరిట పాకిస్థాన్ ఇప్పుడు భారీ స్థాయిలో తమ సైనిక విన్యాసాలను బలోపేతం చేసుకొంటోంది. ఉపరితలం నుంచి ఉపరితలానికి దూసుకువెళ్లే ఈ క్షిపణి తమ ముందు 120 కిలో మీటర్ల దూరంలోని శత్రు లక్ష్యాన్ని ఛేదించగలదు. దీనికి ఇతరత్రా కూడా అన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. అధునాతన రీతిలో ఇది శక్తిని సంతరించుకుని ఉంది. దాడుల విషయంలో తాము భారత్‌కు అణువంత కూడా తీసిపోమని చాటుకునేందుకే పాకిస్థాన్ ఇప్పుడు క్షిపణి ప్రయోగానికి సిద్ధపడిందని విశ్లేషిస్తున్నారు. ఇనుమడించిన ఖచ్చితత్వం, మిస్సైల్ సంబంధిత నావిగేషన్ సిస్టం బలోపేతానికి ఇప్పటిపరీక్ష కీలకం అవుతుంది. ప్రధానమైన సాంకేతికత పాటవాన్ని చాటుకునేలా ఈ క్షిపణి రూపొందింది. సోమవారం ఓ రహస్య ప్రాంతంలో జరిగిన క్షిపణి పరీక్ష ఘట్టాన్ని పాకిస్థాన్‌కు చెందిన పలువురు సైనికాధికారులు, సైంటిస్టులు , ఇంజనీర్లు తిలకించారు. కాగా పరీక్ష విజయవంతం అయినందుకు సంబంధిత అధికారులను పాకిస్థాన్ సైనిక దళాల సంయుక్త అధినేత , ఆర్మీచీఫ్ అభినందనలు తెలిపారు. దేశ ప్రాదేశిక సమగ్రతకు భంగం కల్గించే ఎటువంటి అవాంఛనీయ దాడిని అయినా తిప్పికొట్ట గల , ఇదే సమయంలో ఎదురుదాడులకు సిద్ధపడ గల పాటవం సర్వం సంతరించుకుని ఉన్నామని ఈ నేపథ్యంలో ఆర్మీ చీఫ్ ఇతర వర్గాలు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశాయి.?

# అమెరికాతో దౌత్యానికి కట్టుబడి వున్నాం

అమెరికాతో దౌత్యానికి తాము కట్టుబడి వున్నామని ఇరాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది. రోమ్‌లో గత శనివారం అమెరికాతో జరగాల్సిన నాల్గవ దఫా అణు చర్చలు వాయిదా పడిన నేపథ్యంలో ఇరాన్ ఈ విషయం వెల్లడించింది. చర్చలు, దౌత్య పంథాను కొనసాగించేందుకు నిబద్ధతతో వున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘె సోమవారం తెలిపారు. ఇప్పటికే పలు దఫాలుగా జరిగిన చర్చల్లో కూడా తాము పాల్గొని పూర్తి సన్నద్ధతను ప్రదర్శించామని చెప్పారు. చర్చల సమయానికి సంబంధించి కూడా తాము వెసులుబాటు ధోరణితోనే వ్యవహరిస్తున్నామని చెప్పారు. తదుపరి చర్చలు ఎప్పుడనే విషయమై మధ్యవర్తి ఒమన్ నుండి వివరాలు అందడం కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. చర్చలు జరుపుతున్న అమెరికా ప్రతినిధి బృందం వ్యవహార శైలి, వైఖరులు ఎలా వున్నాయనేదే తమకు అత్యంత కీలకమైన అంశమని బాఘె స్పష్టం చేశారు. అమెరికా అధికారులు చేసే పరస్పర విరుద్ధమైన ప్రకటనల వల్ల ఎలాంటి ఉపయోగం వుండదన్నారు. పైగా తమ ప్రాథమిక వైఖరులను సమర్థించుకునే అంశంపై టెహరాన్ నిబద్ధతపై ఎలాంటి ప్రభావం చూపలేదని కూడా స్పష్టం చేశారు. యురేనియంను దేశీయంగా శుద్ధి చేసుకోవడంతో ఇరాన్ హక్కు అని దానిపై ఎలాంటి వాదనలకు తావు లేదని బాఘె పునరుద్ఘాటించారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి







**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**కాత్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

**దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

**రామవరంలో మంచినీటి సరఫరా పరిశీలన**

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఫార్మార్ రిజిస్ట్రర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూములు భూ స్వభావం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.

**కాత్రియాల జడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

వర్ధన్నపేట మండలం కాత్రియాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పిల్లలు క్రీడలు మరియు ఇతర సహ పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, తద్వారా వారి శారీరక, అభిజ్ఞ సామర్థ్యాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల సజాత్మకతను పెంపొందించాలని అధికారులను సూచించారు.

**దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్ర కలెక్టర్ పరిశీలన**

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన**

వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అయితే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు.

**మంచినీటి సరఫరా పరిశీలన**

రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైర్హాజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్, తహసిల్దాల్ విజయసాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కసాయి మూకలపై కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

కొనసాగిస్తున్నదే దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రాల్లో ప్రజలకు అన్యాయాలు జరుగుతుందో అలాంటి అన్యాయాల పైన నిరంతర పోరాటాలు చేస్తూ ప్రశ్నించడానికేనని స్పష్టంచేశారు. కుల మత వర్గ భేదాలకు అతీతం కాకుండా సర్వ మతాలకు సమాన ప్రాధాన్యతను ఇచ్చే విధంగా ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ ప్రశ్నించడం భారత రాజ్యాంగం జర్నలిస్టులకు కల్పించిన హక్కుగా భావిస్తామన్నారు. పనిచేయని నాయకులను విమర్శించినంత మాత్రాన నాయకులకు పెద్దగా ఒరిగేదేమీ లేదు కానీ నాయకుల పేర్లు చెప్పుకొని సంస్కారం లేని సన్నాసుల కన్నా హీనంగా ఆడవాళ్లను తిడుతుండడం యథా నాయక తథా కార్యకర్తనే విధంగా ఉందన్నారు. భారతదేశంలో చట్టాలు న్యాయస్థానాలు అంత పకడ్బందీగా పనిచేస్తున్నప్పుడు మనుషుల చేతిలో మారణాయుధాలు ధరిస్తూ ఇతరులపై విచక్షణారహితంగా దాడులు చేసే హక్కు ఏ చట్టం కల్పించిందో ఏ న్యాయస్థానం కల్పించిందో ఆయా దాడులకు సామాన్యులను పురికొల్పుతున్న ప్రజా నాయకులు బహిరంగపరచాలన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ నాయకులు నిజాయితీని ప్రదర్శించాక జర్నలిస్టులకు ప్రశ్నించే అవకాశం ఎందుకు కలుగుతుందన్నారు. ఎన్నికల సమయాల్లో కాళ్ళా వేళ్ళ పడి వార్తలు రాయించుకోంగా లేనిది ఎన్నికలయ్యాక అక్రమ మార్గంలో గెలువగానే రాజకీయమనే అహంకారంతో కొమ్ములు పెంచుకొని ఎలా పడితే అలా బూతులు తిట్టిస్తామంటే ప్రజాక్షేత్రంలో ఉన్న సంగతిని మర్చిపోకూడదన్నారు. ఏకంగా అల్లరిముకలకు ఇష్టమైన నాయకుల పేర్లు ప్రస్తావిస్తూ మరీ తిడుతుండడం ఎంత సిగ్గుమాలిన దుచ్చేర్యో ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న దాడుల దృష్ట్యా దేశం విచ్ఛిన్నమయ్యే ఆస్కారం కనిపిస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ విధమైనటువంటి ఉద్యమం కొనసాగిందో దక్షిణాది రాష్ట్రాలు దేశంగా ఏర్పడడం కోసం త్వరలో ఉద్యమం జరగబోతుందంటూ ఆశాభావం వ్యక్తపరిచారు. నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాల్సిన నాయకులు దాడులు చేయిస్తున్నారన్నారు. దళితులు ఎస్సీలు ఎస్టీలు బీసీలు మైనార్టీలు అణగారిన ఓసీలు అనే తారతమ్య భేదం లేకుండా అన్ని వర్గాల కోసం పనిచేయగల సమర్థవంతమైన జర్నలిజాన్ని కొనసాగిస్తున్నామని ఆ విధంగా కొనసాగించబడుతున్న జర్నలిజాన్ని ప్రభుత్వాలతో పని లేకుండా ప్రజలందరూ అండగా నిలుస్తూ ఆదరించాలని కోరినారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవ సంఘాలపై జరుగుతున్న క్రూరమైన దాడులకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. పాస్టర్లను పచ్చి బూతులు తిడుతూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ ఆనంద పడుతున్న అల్లరిముకలపై చర్యలు చేపట్టే హక్కు ప్రభుత్వాలకు లేదా అంటూ సూటిగా ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల్లో కొన్ని గ్రూపుల సమూహాలు రాజకీయ ప్రధాన నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ బూతులు తిడుతుండడం చూస్తుంటే పక్కాగా ఇలాంటి ఆకతాయి శక్తులను అలాంటి ప్రధాన నాయకులు పెంచి పోషిస్తున్నారని అలాంటి నాయకులు ఎంతటి వారైనా ప్రజాసేవకు చేతగాని,పనికిమాలిన నాయకులుగామిగిలిపోక తప్పదన్నారు. అలాంటి నాయకుల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. "ల"కారం అనే పదాలను ఫోన్ నెంబర్లతో సహా జతపరుస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు అంటే ప్రభుత్వాల అసమర్థ పాలన ఏ స్థాయికి దిగజారి పోతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఆకతాయి శక్తులను పెంచి పోషించి సామాన్య ప్రజల మీదికి ఉసిగొల్పాలనే దురుద్దేశం కలిగినప్పుడు చట్టాలు న్యాయస్థానాలను ఎందుకు కొనసాగిస్తున్నారు అంటూ ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నించారు. రాజకీయ ఎన్నికల నియమావళి భారత రాజ్యాంగంలోని భాగమైన సంగతిని భారత దేశంలోని అన్ని రాష్ట్రాలు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు గుర్తెరుగపోతే అలాంటి నాయకులు మూరు?లతో సమానం అన్నారు. జర్నలిస్టు అనేవాడు ప్రశ్నిస్తే నచ్చకపోతే ఖండించాలి గాని బూతులు తిట్టిస్తామని అల్లరిముఖలను రెచ్చగొడితే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదన్నారు. ప్రజాసేవలో చేతగాని వెధవలందరు చేసే పని ఇదేనన్నారు. ఏ ప్రభుత్వం చూసిన ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలకు విరుద్ధమైన పరిపాలనను కొనసాగిస్తున్నాయన్నారు అలాంటి ప్రభుత్వాలపైన ఉన్నత న్యాయస్థానాలు, అత్యున్నత న్యాయస్థానాలు సుమోటో కేసులు నిర్వహించి చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించే విధంగా,ప్రభుత్వాలకు సిగ్గు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కనీసం 70శాతం హామీలను నెరవేర్చని ప్రభుత్వాలను రానున్న కాలంలో ఎన్నికల నియమావళి నుండి బహిష్కరించే విధంగా అత్యున్నత న్యాయస్థానాలు చట్టాలను రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. మతాలతో సంబంధం లేకుండా కులాలతో సంబంధం లేకుండా జాతులతో సంబంధం లేకుండా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఖచ్చితంగా ప్రశ్నించి తీరుతామని గంటాపరంగా వెల్లడించారు. జై భీమ్ సంస్థకుఅండగా నిలుస్తున్న లక్షలాది, కోట్లాదిమంది ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారన్న సంగతిని మర్చిపోకూడదన్నారు. మేము ప్రశ్నించే దాంట్లో నిజాయితీ లేకపోతే అది ప్రజలు చూసుకుంటారు గాని నాయకుల కనుసందుల్లో ప్రత్యక్షపు మానసిక దాడులేందని సూటిగా అడిగారు. భారతదేశవ్యాప్తంగా 150 కోట్ల జనాభాలో ప్రభుత్వాలను విమర్శించే ప్రముఖులు కోట్లల్లో ఉన్నారన్నారు. మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే వెధవలు ఆయా మతాలలోని ఉన్నతమైన వ్యక్తులు హితబోధ చేస్తున్న మాటలను పసిగట్టాలున్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలారా జై భీమ్ సంస్థకు అండగా నిలువండని పిలుపునిచ్చారు. పేద ప్రజల గొంతుకగా కష్ట కాలంలో ప్రజలకు అండగా నిలవడంలో అధునాతన శక్తిగా ఎదుగుతున్న జై భీమ్ సంస్థకు ప్రజలే రక్షకులుగా నిలబడాలని విన్నవించారు.



**కచరా బూతులకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవు..**

జై భీమ్ సంస్థ అధినేతనైన నాపై నా కుటుంబ సభ్యులపై నా సంస్థలో పనిచేస్తున్న సిబ్బందిపై జరుగుతున్న మానసిక భౌతిక దాడుల పట్ల స్థానిక పోలీస్ స్టేషన్లో సంబంధించిన ఆధారాలను జతపరుస్తూ ఫిర్యాదు చేయగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికార యంత్రాంగం త్వరితగతినకేసు నమోదు చేసి నిందితుల గాలింపు కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపడం నేను నా కుటుంబ సభ్యులు నా సంస్థ సిబ్బంది ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. క్రైమ్ నెంబర్ 217/2025 అండర్ సెక్షన్3(ఐ)( ఆర్)(ఎస్) ఆఫ్ ఎస్సి,ఎస్టి పిఓఏ యాక్ట్ 1989 అండ్ 351(4) బిఎన్ఎస్ చట్టం కింద ప్రథమ ముద్దాయిగా అఖిల్ రెడ్డిని రెండవ ముద్దాయిగా గోపిని చేరుస్తూ కఠినమైన చర్యలు తీసుకునే విధంగా కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే కాకుండా భారత రాజ్యాంగ విలువలని తెలంగాణ పోలీస్ శాఖ కాపాడే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. భారతదేశంలో అత్యంత విలువైన ఫోర్త్ ఎస్టేట్ జర్నలిజం ప్రపంచ దేశాలకి ఆదర్శంగా నిలుస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో మతకల్లోలాల పేర్ల మీద నానా బూతులు తిడుతూ ప్రభుత్వాలకు చెడ్డ పేరు తీసుకురావడంలో ఆకతాయిలు గ్రూపులుగా, సమూహాలుగా ఏర్పడి సామాన్యులపై విచక్షణారహితమైన దాడులు చేస్తూ చట్టాలకు న్యాయస్థానాలకు ఏమాత్రం భయం లేకుండా విచ్చలవిడి దుబారా బూతులకు పాల్పడుతూ ప్రభుత్వాలను తప్పుతోవపట్టిస్తున్నారన్నారు. పలుమార్లు ఇద్దరు ముద్దాయిలు అఖిల్ రెడ్డి, గోపీలు నా సంస్థపై విరుచుకుపడుతూ కుటుంబ సభ్యులతో పాటు నన్ను నానా బూతులు తిడుతూ చంపేస్తామని బెదిరింపులకు పాల్పడినప్పటికిని మౌనమే వహించాను తప్ప చర్యల కోసం ముందుకెళ్ళ లేకపోయానన్నారు. వృత్తిపరంగా విపరీతమైన పని ఒత్తిడితో ఉంటున్న నాపై అనునిత్యం దాడులకు ఎగబడుతుండడం భరించలేక చివరకు పోలీసులను ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పు ఆధారంగా జర్నలిస్టులను బహిరంగంగా గాని మాధ్యమాలలో గాని నేరుగా దూషణలకు,దాడులకు పాల్పడితే ఏ విధమైన చర్యలు తీసుకోబడతాయో ఇలాంటి కేసుతోనైనా ఆకతాయిలు మేలుకోవాలని సూచించారు. జర్నలిస్టు వృత్తిని గాని కులాలను గాని మతాలను గాని రెచ్చగొట్టే విధంగా దాడులకు పాల్పడితే పోలీస్ అధికారులతో పాటు ప్రభుత్వాలు కనికరం లేకుండా చర్యలు చేపట్టాలని దానివల్ల సభ్య సమాజ నిర్మాణం స్థాపించిన వాళ్ళు అవుతారని కోరినారు.

## సంపాదకీయం

# మనసు కవి ఆత్రేయ

1921 మే 7 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగ యుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డులను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యా నంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్దానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలి పోయారు. ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలు న్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమాను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణ రస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేక పోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంట పడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేదు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది. 'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టు కోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేం దుకు క్యూ కట్టారు. 'అర్థాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'లో 'శేషశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్ద బంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...','స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారాం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్ని భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్థవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు. రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్థానో ఎందరికి తెలుసు అనేవారు.తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటల తోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది." పాట,, "తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా" పాట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చిట్టా అనంతమే అవుతుంది. మరోచరిత్ర సినిమాకి రాసిన పాటలు ఏ తీగ పువ్వునో...ఏ కొమ్మ తేటినో... పదహారేల్లకు...నీలో నాలో బలే బలే మగాడివోయ్ ...నీ అన నీ దానినోయ్...అనే పాటలు ఇప్పటికి శ్రోతలని అలరిస్తూనే ఉన్నాయి. కృష్ణ, శారదలు నటించిన "ఇంద్ర ధనుస్సు" సినిమాలోని పాట "నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి" అనే పాట ఆత్రేయకు అత్యంత ఇష్టమైన పాటగా చెబుతారు. అతన్టు ఒకసారి ఏదో సందర్భంలో ఈ పాట నా జీవితానికి సంబంధించిన పాట అని చెప్పారు. మనసును గూర్చి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు రాసి ఉండలేదు. అందుకనే ఆయనను మనసు కవి అనేవారు. ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాకుండా, అనేక సినిమాలకు మాటల రచయితగా కూడా ఉన్నారు. ముఖ్యంగా ప్రేమనగర్ సినిమా విజయంలో ఆత్రేయ రాసిన పాటలు, మాటలు ముఖ్యభూమిక వహించిందంటే అతిశయోక్తి కాదు.

# యుద్ధాల నుండి అభివృద్ధికి

వియత్నాం పేరు వినగానే, ఒక గొప్ప పోరాట చరిత్ర మన కళ్ల ముందు మెదులుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు చూసిన, ఎంతో సహనాన్ని, త్యాగాన్ని నిలబెట్టుకున్న దేశం వియత్నాం. ఇటీవలే హొూచిమిన్ సిటీలో జరిగిన వియత్నాం పునరేకీకరణ యాభయ్యవ వార్షికోత్సవ కార్యక్రమానికి వియత్నాం ప్రభుత్వ ఆహ్వానంపై హాజరై వచ్చాను. అక్కడి అనుభవాలు, చరిత్ర, ప్రజల చైతన్యం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి థులామ్ ను మన భారతీయ సంప్రదాయం ప్రకారం సత్కరించే అవకాశం కలిగింది. వలసల నుండి విజయవంతమైన ప్రజా పాలన దిశగా.. వియత్నాం చరిత్ర అనేది వలస పాలనలపై తిరుగుబాటు, స్వతంత్ర ఉద్యమాల విజయం, ప్రజా కేంద్రిత పాలన వికాసాన్ని చూపిస్తుంది. ఫ్రెంచ్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత కొరియా, అమెరికాలతో మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన యుద్ధాలను ఎదుర్కొంది. అమెరికాతో యుద్ధంలో 30 లక్షల మంది చనిపోయారు. 20 లక్షల మంది గాయపడ్డారు. మూడు లక్షల మంది కనిపించకుండా పోయారు. అధునాతన యుద్ధ సామాగ్రి వున్న అమెరికాతో తలపడి 59 వేల మంది అమెరికన్ సైనికులను హతమార్చింది. ఇది వారి పోరాట శక్తికి నిదర్శనం. హొూచిమిన్ సిటీలోనికు కు చి జిల్లాలో, సుమారు 250 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భూగర్భ సొరంగాలు మానవ శక్తి ఎంత దృఢంగా ఉండగలదో చూపిస్తున్నాయి. ఇవి గెరిల్లా యుద్ధ కేంద్రాలుగా, ఆయుధ నిల్వలుగా, ఆసుపత్రులుగా, వంట గదులుగా, పొలిటికల్ మీటింగ్ రూం లాగా యుద్ధ కాలంలో ఉపయోగించేవారు. 1940లో మొదట ఫ్రెంచ్ వలస పాలనకు ప్రతిఘటనగా తవ్విన టన్నెళ్లు, అమెరికాతో యుద్ధంలో మరింతగా పెంచి ఉపయోగించారు. యుద్ధాలే కాదు, రసాయనాల పీడ కూడా యుద్ధంలో అమెరికా 'ఏజెంట్ ఆరంజ్' లాంటి రసాయనాలు వాడి వియత్నాంను గెలవాలనుకుంది. అయినా వియత్నాం వీరులు వాటిని ఎదుర్కొన్నారు. వీటి వల్ల 30 లక్షల మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. క్యాన్సర్, జనన లోపాలు, శారీరక వైకల్యాలు యుద్ధం ముగిసిన తర్వాత పుట్టిన తరాలపై కూడా ప్రభావం చూపించాయి. 1986లో ప్రారంభించిన "డోయ్ మోయ్" ఆర్థిక సంస్కరణల ద్వారా, వియత్నాం కేంద్ర ప్రణాళిక విధానాల నుంచి మార్కెట్ ఆధారిత విధానాల వైపు సాగింది. అయితే, ప్రజల అవసరాలే కేంద్రబిందువుగా కొనసాగాయి. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కొత్త పుంతలు తొక్కి విజయవంతం కాగలిగింది. 1975 యుద్ధం తర్వాత వియత్నాం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 నాటికి 70 శాతం ప్రజలు పేదరికంలో జీవించేవారు. అటువంటి పరిస్థితిలో 1986లో 'డోరు మోరు' పేరుతో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక సంస్కరణలు ప్రారంభించింది. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులకు అవకాశాలు ఇచ్చినప్పటికీ ప్రజల ప్రయోజనాలే కేంద్రంగా ఉంటున్నాయి. 1990 తర్వాత వియత్నాం జిడిపి ఏటా 6 శాతానికి పైగా పెరుగుతూనే ఉంది. 2024లో వియత్నాం జిడిపి 476.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది 2023లోని 5.05 శాతం వృద్ధితో పోలిస్తే 7.09 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఎగుమతులు 14.3 శాతం పెరిగి 405.53 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ముఖ్య కారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 9.4 శాతం పెరిగి 25.35 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసింది. ఇదంతా కమ్యూనిస్టు పాలనలో వియత్నాం సాధించిన అభివృద్ధి. వియత్నాంలో సైన్యానికి, యువతకు ప్రాధ్యాన్యత ఇస్తున్నట్లు కనబడింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉత్తర, దక్షిణ వియత్నాంల ఏకీకరణ యాభయ్యవ వార్షికోత్సవంలో ఆర్మీ మేజర్ జనరల్ చాన్ నాక్ థు, యువత తరఫున ఒక యువతి మాట్లాడారు. వియత్నాం విజయం సైనిక పరమైనదేగాక, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా విజయవంతమైన ప్రయోగం. ప్రజల చిత్తశుద్ధి, నాయకత్వ నిబద్ధత, గణనీయమైన యువత పాత్ర, భాగస్వామ్య పాలన వంటి అంశాలు, భారత్ వంటి దేశాలు నేర్చుకోవాల్సిన అంశాలు. పారదర్శకతతో కూడిన కమ్యూనిజం ప్రజల మద్దతుతో ఎలా విజయవంతం అవుతుందనడానికి వియత్నాం ఉదాహరణ. అంతిమంగా చెప్పాల్సిందేమంటే విజయం అనేది సాధన కాదు, అది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే. ఈ ఉత్సవాలకు స్పెయిన్ నుండి వచ్చిన మహిళా ప్రతినిధి నా పక్కనే కూర్చుని వున్నపుడు 'ఇక్కడ ప్రతిపక్షం లేకుండా ప్రజల అసంతృప్తి వంటివి ఎలా ఉండవా?' అన్న చర్చ వచ్చింది. దానికి ఆమె తానే సమాధానమిస్తూ, 'ప్రజలను పాలనలో భాగస్వాములుగా చేసి వారికి అవసరమైనవి సమకూర్చగలిగితే వారిలో అసంతృప్తికి చోటుండదు. బహుళ పార్టీ వ్యవస్థతో వాళ్లకు పనీ లేదు' అని పేర్కొన్నారు. ఇది వియత్నాం విజయ రహస్యానికి అద్భుతమైన వ్యాఖ్యానం.

# కష్టకాలంలో కార్మికుల సమ్మెలు

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం వల్ల తెలంగాణ సంక్షేమ పథకాల అమలుకు వెలకట్టలేనంత డబ్బు ఖర్చు అయ్యే ఆస్కారం ఉందని డాక్టర్ బరిగెల శివ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక అసమానతల దృష్ట్యా వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఆర్టీసీ కార్మికులు నిర్వహించబోయే సమ్మెను వాయిదా వేసుకోవడం వల్ల సామాన్య ప్రజలకు అత్యంత మేలు చేసిన వారయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల ప్రస్తుతానికి రెండు కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోగలిగినారని స్పష్టం చేశారు. కార్మిక శాఖలో కార్మిక సంస్థల్లో అత్యంత రెండవ బలమైన సంస్థగా ఆర్టీసీ సంస్థ కొనసాగుతుండగా ఆర్టీసీ నష్టాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా కరుడుగట్టిన అప్పుల భారం లో కూడా ఆర్టీసీ సంస్థను గణనీయంగా ముందుకు నడిపిస్తుండడం అభినందించే విషయం అన్నారు.ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తుండడంతోపాటు కార్మికుల కష్టాల్లో తోడుగా ఉంటూ ఆర్టీసీ వ్యవస్థకు పునర్ వైభవాన్ని తీసుకురావడానికి ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ ఆర్టీసీ సంస్థను బలమైన సంస్థగా తీర్చిదిద్దే విధంగా సర్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆర్టీసీ సంస్థలో ఉద్యోగ నియమకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం మొదటి ఘనత ఐతే మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఒక్కసారిగా ప్రయాణాల సంఖ్య అమాంతం పెరిగిపోవడంతో ఆర్టీసీ సంస్థ బలోపేతానికి ప్రభుత్వం ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయడం ఆర్టీసీ అభివృద్ధిలో భాగమన్నారు. గతంలో అత్యంత విలువైన ఆర్టీసీ ఆస్తులను వేలం వేసిన సందర్భాలు ఉన్నప్పటికిని వాటి వల్ల ఆర్టీసీ సంస్థకు పెద్దగా లాభం చేకూర్చబడడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావలసిన హక్కులలో జాప్యం జరగడం అనివార్యమైనప్పటికిని రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థిక స్థితిగతులు పెను భారాన్ని తెచ్చి పెడుతున్న సందర్భంగా సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల అభివృద్ధి కూడా ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉండేనన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఆసమానతల్లో కొట్టుమిట్టాడుతుంటే ఒకవైపు ఉద్యోగ నియమకాలను కల్పిస్తూ మరోవైపు సంక్షేమ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తూ అప్పుల రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నడిపించడానికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు తల ప్రాణం తోకకు వస్తుందన్నారు. కొన్ని సంస్థలైతే పనిగట్టుకొని ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో నిజాయితీగా చెప్పాలంటే 20 ఏళ్లుగా అత్యంత కడు బీద స్థితిలో జీవిస్తున్నది మాత్రం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులేనన్నారు. అన్ని విధాలుగా ప్రభుత్వ నియమ నిబంధనలకు అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులకు కనీసం న్యాయం చేసే విధంగా అన్ని విశ్వవిద్యాలయాలు ఉపకులపతులు వాళ్లకు మేలు చేయాలన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంవత్సరానికి గాను కోట్ల రూపాయల బ్లాక్ గ్రాంట్ ను పెంచి సహకరిస్తుండగా పార్ట్ టైం అధ్యాపకులను సంవత్సరాల తరబడి ఇబ్బందులకు గురి చేయడంలో అధికారులు మాత్రం మొండిపట్టును వదలకుండా పార్ట్ టైం అధ్యాపకులపై కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్న అధికారుల మాటలు వింటూ నిజాయితీగా న్యాయం చేయాల్సి ఉన్నప్పటికిని కాలం వెలిబుచ్చుతూ అధికంగా జాప్యం చేయుచు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు తప్ప పార్ట్ టైం అధ్యాపకులను సరైన సమయంలో ఆదుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పటికీ విశ్వవిద్యాలయాలు కనికరించకపోవడం ఎంతటి కఠోరమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కార్మికులు ఆశ వర్కర్లు మున్సిపల్ వర్కర్లు ప్రభుత్వ దృష్టిలో అత్యంత కష్టజీవులుగా సేవలందిస్తున్నారని గుర్తింపు ఉందన్నారు.రాష్ట్ర ఆర్థిక గణాంకాలు లెక్కలు పరిపాలనకు అభివృద్ధికి సంక్షేమ పథకాలకు జీతాల చెల్లింపుకు ఏమాత్రం సరిపోవటం లేదని ప్రతి నెల 5 వేల కోట్ల పైబడి అదనంగా ప్రభుత్వ పాలనకు ఖర్చులు అవుతుండడం ప్రభుత్వ లెక్కలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్టిగా ప్రతి ఎమ్మెల్యే అభివృద్ధి సంక్షేమాల అమలు కోసం డివిజన్లో వారిగా గాని గ్రామాల వారీగా గాని స్థిరాస్తులు కలిగిన సంపన్నులను ఎన్నిక చేసుకొని సమాజ సేవలో నియోజకవర్గ సేవలో గ్రామ సేవలో డివిజన్ సేవలో అభివృద్ధి ప్రదాతలుగా ముందుకు సాగడానికి దత్తత తీసుకునే విధంగా ప్రభావితం చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం నుండి లక్షల సంఖ్యలో ఇతర దేశాల్లో స్థిరపడ్డ సంపన్నులు రాష్ట్ర అభివృద్ధిలో పాలి భాగస్తులు కావాలని పిలుపునిచ్చారు.సంస్థల అమ్మకాలు ప్రభుత్వ సంస్థల వేలం వేయడాలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కొనసాగడం లేదన్నారు పైగా అభివృద్ధి కోసం పరిశ్రమల పెట్టుబడులను నిలువరించబడే స్థాయికి సామాన్యులను రెచ్చగొడుతూ ఉద్యమాలను సృష్టిస్తూ అభివృద్ధికి అడ్డుపడుతూ అనేక అంతరాయాలను సృష్టిస్తున్నారన్నారు.నిజాయితీగా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చెల్లిస్తున్న మొత్తం ఆదాయంలో 40 శాతం ఆదాయం మాత్రమే తెలంగాణకుకేంద్రం కేంద్రం చెల్లిస్తుండడం ఆర్థిక లోటుకు ప్రధాన కారణం అన్నారు.బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలిపిన విధంగా తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని కానీ దానిని తెలంగాణ పాలకులు అప్పుల రాష్ట్రంగా మార్చారని ఏదైతే తెలిపినారో తెలంగాణ ఏర్పడ్డ పరిస్థితులను నేటి వరకు కొనసాగించిన తీరు ప్రస్తుతం కొనసాగించబడుతున్న తీరు ఆర్థిక లావాదేవీలు ఆర్థిక రాబడి అప్పుల పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రస్తుత కాలంలో పరిపాలన కొనసాగించాలంటే కత్తి మీద సాముల తయ్యారైందన్నారు.కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి జరిగితేనే పరిపాలన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అభివృద్ధి సంపూర్ణంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు.18 నెల కాలంలోనే అత్యంత విలువైన పరిపాలనను అందించుటలో సఫలీకృతమైన సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన తక్షణ కర్తవ్యంలో భాగంగా భూభారత్ చట్టాన్ని అమలుపరుస్తూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేస్తూ అందులో భాగంగా ఎక్కువ శాతం అనర్హులకు కేటాయించబడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలలో లోపాలను సవరిస్తూ.మహిళా అభివృద్ధికి సహకరించే విధంగా వడ్డీ లేని రుణాలను కల్పిస్తూ ప్రతి కుటుంబానికి అండగా ఆసరాగా నిలువాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టం కింద అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అది కూడా కేవలం 5 ఎకరాల సాగు బడిలో ఉన్న రైతులకు మాత్రమే చెల్లుబాటు అయ్యే విధంగా ప్రభుత్వం భూభారతి చట్టంలో పక్కగా పొందుపరచాలన్నారు.ఆర్థిక అసమానతలు అధికమవుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఖర్చులను పూర్తిగా తగ్గిస్తూ సంక్షేమ పథకాల్లో అనర్హులకు లబ్ధి చేకూర్చబడుతున్న విధానాన్ని తగ్గిస్తూ పరిపాలనను కొనసాగించాలన్నారు. ప్రధానంగా కాంట్రాక్టు టెండర్ల విషయాలలో హైయెస్ట్ కెపాసిటీకిరెండు మూడు రేట్లు ఎస్టిమేషన్స్ వేస్తూ టెండర్లను పిలుస్తున్న విధానానికి స్వస్తి పలకాలని నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూనే అత్యంత నాణ్యతతో కూడిన పరిపాలన వైపు తెలంగాణ రాష్ట్రాన్ని నడిపించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.అన్నిటికన్నా ప్రధానంగా ఎండాకాలంలో నీటి సౌలభ్యం లేని ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఆటోకార్మికులకు, కూలి కార్మికులకు,రైతు కార్మికులకు,మున్సిపల్ కార్మికులకు,ఔట్సోర్సింగ్ కార్మికులకు,విద్యుత్ కార్మికులకు,వైద్యశాఖ కార్మికులకు,ప్రభుత్వం చెల్లిస్తున్న రాయితీలలో అధిక శాతం దారి మల్లుతోందని ఆ వైపుగా ప్రభుత్వం చెల్లిస్తున్న అత్యంత సొమ్ముకు న్యాయం జరిగే విధంగా అన్ని వ్యవస్థలపై ఒక ప్రత్యేకమైన ఉన్నతాధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించి ప్రభుత్వం చెల్లిస్తున్న సొమ్ము కింది స్థాయి కార్మికులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని కోరినారు.కార్మికుల ఐడి కార్డ్ ఆధారంగా ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్నుల రూపంలో సొమ్ము పట్ల అన్నిటిలలో మినహాయింపు కల్పిస్తూ తగు న్యాయం చేయాలని అవే అన్ని సంక్షేమ పథకాలు కన్నా బలమైన సంక్షేమ పథకంగా ఉపయోగకరమైన సంక్షేమ పథకంగా ప్రభుత్వానికి ఘనకీర్తితో పాటు గణనీయమైన పేరు తెచ్చిపెడతాయని మరొకసారి తెలియజేశారు.కష్టకాలంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తున్న కార్మిక లోకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఉద్యమాలను ఊపిరిగా భావిస్తున్న రాజకీయ నాయకులు పార్టీలతో ప్రభుత్వాలతో సంబంధం లేకుండా కార్మికులకు కష్టకాలంలో అండగా నిలుస్తూ తగిన సహాయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా ఆర్టీసీ సమ్మెను విరమిస్తున్నామంటూ ఆర్టీసీ జేఏసీ నేతలు బహిరంగ ప్రకటన చేయడం ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలమైనందున సమ్మె విరమిస్తున్నట్లు తెలియజేశారన్నారు. ప్రభుత్వం దృష్టికి మూడు ప్రధాన సమస్యలను తీసుకెళ్లిన ఆర్టీసీ జేఏసీ నాయకుల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగీకరించడంతో సమ్మె విరమించారు. అందులో మొదటగా ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి కేటాయించాలని రెండవ ప్రధాని డిమాండ్ గా మూడవది కారుణ్య నియామకాలు తక్షణమే చేపడుతూ ఆర్టీసీ కార్మికులకు తగిన రీతిలో సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరగా మూడు ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకొని ఆర్టీసీ జేఏసీ నాయకులతో జరిపిన చర్చలు పూర్తిగా సఫలమైనాయని దానివల్ల ఆర్టిసి కార్మికులు సమ్మె విరమిస్తున్నట్లు జేఏసీ నేతలు వెల్లడించారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతుందని ఆర్టీసీ జేఏసీ నాయకులు ప్రభుత్వంతో జరిపిన చర్చలు అన్ని శాఖలు ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ






**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్‌ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసిపి తిరుపతి, ఇన్స్‌స్పెక్టర్లు రమేష్, రాఘవేందర్, మహేందర్ తో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

## మాలేక్యులార్ డాకింగ్ పై కేయూలో జాతీయ కార్యశాల



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 2025 జూన్ 13 నుండి 15 వరకు మోలిక్యులర్ డాకింగ్ అండ్ డ్రగ్ డిస్కవరీ టెక్నాలజీ అంశంపై జాతీయ కార్యశాల నిర్వహిస్తున్నట్టు ఆ విభాగ అధిపతి ఆచార్య జి.షమితా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యశాలకు సంబంధించిన బ్రోచర్ ను కాకతీయ యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం, జంతు శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య షమితా, ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య నారాయణ లతో కలిసి వీసీ ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యశాల డైరెక్టర్, విభాగ అధిపతి ప్రో. షమిత మాట్లాడుతూ ప్రో మామిడాల ఇస్తారి నిర్వహణ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఈ మూడు రోజుల కార్యశాలలో ఇన్ సిలికో డ్రగ్ డిజైన్, మాలిక్యూల్ బిల్డింగ్, ప్రోటీన్ మాడలింగ్, డాకింగ్ సిమ్యులేషన్ తదితర అంశాలపై హాండ్స్ ఆన్ ప్రాక్టికల్ చేయిస్తున్నట్లు తెలిపారు. వివిధ యూనివర్సిటీ ఫ్యాకల్టీ, పీ.ఎచ్.డీ స్కాలర్లు, సైన్స్ ల్యాబరోటరీ లో పనిచేస్తున్న వారు, ఫార్మసీ రంగంలో పనిచేస్తున్న వారు ఈ కార్యశాలకోరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మూడు రోజులపాటు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యశాల జంతు శాశ విభాగం సెమినార్ హాల్ లో కొనసాగనున్నట్టు తెలిపారు. ఈ కార్యశాలలో చేరాలనుకునేవారు. ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని అందుకు కావాల్సిన సమాచారాన్ని కాకతీయ యునివర్సిటీ వెబ్ సైట్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. కార్యశాల వివరాల కొరకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రో మామిడాల ఇస్తారి (9110741338) ను సంప్రదించాలని కోరారు.

## సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సామజిక బాధ్యత అబినందనియం

**కేయూ రిజిస్ట్రార్ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సామజిక బాధ్యత అబినందనియం అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయానికి రెండవ విడుత కంప్యూటర్ లను హైదరాబాద్ లోని ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సామజిక బాధ్యతలో భాగంగా 60 డెస్క్ టాప్ కంప్యూటర్ లను వితరణ చేసిన సందర్భంగా ఇన్ఫోసిస్ సంస్థ ను అబినందించారు. మాజీ వైస్ ఛాన్సలర్ కరుణ వాకాటి, ఐ.ఎ.ఎస్ చొరవతో, కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి, ప్రవాస భారతీయుడు, అమెరికా సంయుక్త రాష్ట్రాల నివాసి రవి పులి సహకారం తో, అప్పటి కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి ప్రతిపాదనలకు, హైదరాబాద్ ఇన్ఫోసిస్ సంస్థ నుంచి 300 డెస్క్ టాప్ కంప్యూటర్ లకు ప్రాధమికంగా అనుమతి వచ్చింది అని, అందులో భాగంగా మొదటి విడుత డిసెంబర్ నెలలో 60 కంప్యూటర్ లను అందుకొని వివిధ విభాగాలకు, కార్యాలయాలకు అందించినట్టు రిజిస్ట్రార్ వి. రామచంద్రం తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ సంస్థ దాతృత్వాని వైస్ ఛాన్సలర్ కే. ప్రతాప్ రెడ్డి స్వాగతించారు, సంస్థ ప్రతినిధులు మనిష్ సాబూ, పద్మజ రమణి, వంశీ ముత్యపు ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అబినందించారు, ముందు ముందు మరిన్ని డెస్క్ టాప్ కంప్యూటర్ లను విశ్వవిద్యాలయానికి అందించాలని కోరారు. వివిధ విభాగాలకు వారి వారి అవసరాల మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ నెట్ వర్క్ డైరెక్టర్ డాక్టర్ డి. రమేష్ ఎంపిక చేసి, దశల వారిగా విభాగాలకు అందిస్తారని రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలు ఆర్థిక వృద్ధి ఆయురారోగ్యాలతో ఉండాలి

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల నియోజకవర్గ ప్రజలు దుర్గామాత ఆశీస్సులతో ఆర్థికవృద్ధి, ఆయురారోగ్యాలతో ఉండాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు.మంగళవారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం ఎల్గూర్ స్టేషన్ గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు దేవాలయ కమిటీ చైర్మన్ గుగులోత్ రమేష్ నాయక్ ఆహ్వానం మేరకు దుర్గమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా నాయకులు బుగ్వేద్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మద్రి కాంతి, ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, యూత్ నాయకులు ఆగపాటి రామకృష్ణ, గీసుకొండ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్,సంగెం మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కందికొండ సన్నీ, మండల నాయకులు కత్తి నరేష్ తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

## డీన్ ఉత్తర్వులను అందుకున్న ఆచార్య రాజేందర్ కట్ల





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ డీన్ గా ఆచార్య రాజేందర్ కట్లను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు, ప్రస్తుత డీన్ ఆచార్య అమరవేణి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, ఆచార్య రాజేందర్ విశ్వవిద్యాలయంలో 2005 వ సంవత్సరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ప్రవేశించారు, ఇప్పటి వరకు విభాగ అధిపతి గా, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా, పాఠ్య ప్రణాళిక అద్యక్షులుగా, ఖమ్మం పి.జి.కళాశాల ప్రిన్సిపాల్ గా, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి గా, సెల్ఫ్ ఫైనాన్సు కోర్స్ ల డైరెక్టర్ గా పనిచేసారు, ప్రస్తుతం విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి గా ఉన్నారు. ఆచార్య రాజేందర్ వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల లో 65 పత్రాలు సమర్పించారు, 5 పుస్తకాలను రాసారు, జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో 68 ఆర్టికల్స్ ముద్రితం అయినాయి, ఆచార్య రాజేందర్ పర్యవేక్షణలో 18 పరిశోధకులు పి హెచ్.డి, 12 పరిశోధకులు ఎం ఫీల్ పొందారు, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ వరంగల్ కు ప్రధాన కార్యదర్శి గా ఉన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య రాజేందర్ కట్లను అబినందించారు.

## మొత్తంగా ఆక్రమించుకుందాం!

టెల్ అవీవ్ : గాజా కొత్త ప్రణాళికకు సోమవారం ఇజ్రాయిల్ కేబినెట్ పచ్చ జెండా వూపింది. గాజా ప్రాంతాన్ని మొత్తంగా ఆక్రమించేసుకోవడానికి, ఎంత కాలమైనా అక్కడే తిష్ట వేయడానికి మంత్రులందరూ ఆమోద ముద్ర వేశారని ఇజ్రాయిల్ అధికారులు తెలిపారు. ఈ ప్రణాళికను అమలు చేసినట్లైతే పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయిల్ తన సైనిక కార్యకలాపాలను అపారంగా విస్తరిస్తుంది. దీనికి అంతర్జాతీయంగా కూడా తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే అవకాశాలు వున్నాయి. సోమవారం ఉదయమే జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రణాళికకు మంత్రులందరూ ఆమోదముద్ర వేశారు. అంతకు కొద్ది గంటలు ముందే వేలాదిగా రిజర్వ్ సైనికులను హాజరు కావాల్సిందిగా ఆర్మీ పిలుపిచ్చినట్లు ఇజ్రాయిల్ మిలటరీ చీఫ్ తెలిపారు. హమాస్‌ను ఓడించి, గాజాలోని బందీలందరినీ విడిపించాలన్నది ఇజ్రాయిల్ యుద్ధ లక్ష్యాలుగా వున్నాయి. కొత్త ప్రణాళికను అమలు చేయడం వల్ల వందలు వేల సంఖ్యలో పాలస్తీనియన్లను దక్షిణ గాజాకు తరలిస్తారు. దీనివల్ల ఇప్పటికే తీవ్రంగా వున్న మానవతా సంక్షోభం మరింత పెచ్చరిల్లే ప్రమాదముందని భావిస్తున్నారు.

## పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణం

**అడెం సంజీవరెడ్డి డిసిసి అధ్యక్షులు భువనగిరి జిల్లా**

**చౌటుప్పల్: జై భీమ్ న్యూస్**

చౌటుప్పల్ మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ పులి అనిల్,దన్వంతి అదేవిదంగా డిసిసి అధ్యక్షులు అడెం సంజీవరెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గ్రామస్తాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత పార్టీ కమిటీలను టిపిసిసి నిర్వహిస్తుందని అన్నారు.పార్టీలో అనేక సంవత్సరాలుగా కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.ఈ నెల 20 వరకు అన్ని కమిటీలు పూర్తి అవుతాయని అన్నారు.ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలని తెలిపారు.ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలని అన్నారు.రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసేవరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భోయ దేవేందర్,కరోంటోతు శ్రీనివాస్ నాయక్,సుర్వి నరసింహా గౌడ్,నియోజకవర్గ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,వీరమల్ల భానుమతి,మాజీ ఎంపిపి లు గుత్త ఉమ, బుజ్జి నాయక్, జక్క జంగారెడ్డి,చెన్నగోని అంజయ్య గౌడ్,మొగుదాల రమేష్ గౌడ్,కొయ్యడ సైదులు,బక్క శ్రీనాథ్,ఊదరి నరసింహా,ఢిల్లీ చంద్రకళ,కౌన్సిలర్లు,సర్పంచ్ లు,చౌటుప్పల్,నారాయణ పురం ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల పురోగతిని గురించి జిల్లా కలెక్టర్ కు అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన విద్యుత్తు, తాగునీరు, టాయిలెట్స్ పనులను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన కిచెన్ షెడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు, సీడిపిఓలు పాల్గొన్నారు.



## ఇంట్రెప్రెనేర్షిప్ ఎంప్లాయబిలిటీ అండ్ ఇన్నోవేషన్ హబ్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ గా సిద్ధార్థ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ కే -హాబ్ లోని ఇంట్రెప్రెనేర్షిప్, ఎంప్లాయబిలిటీ, అండ్ ఇన్నోవాషన్ హబ్ కు ఇంచార్జ్ కోఆర్డినేటర్ గా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) మెకానికల్ ఇంజనీరింగ్ ఒప్పంద అధ్యాపకుడు ఎ. సిద్ధార్థను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఎ. సిద్ధార్థను అబినందించారు.

# వరంగల్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు





వరంగల్ జిల్లాలో గొర్రెకుంట లోని బెల్ ఇండస్ట్రీ స్వీట్స్, కారా మిక్చర్ తయారీ కేంద్రంపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి, స్వాతి, శ్రీశికలతో కూడిన బృందం వరంగల్ జిల్లా గొర్రెకుంటలో శ్రీ భవాని స్వీట్స్, కారా తయారీ కేంద్రం (బెల్ బ్రాండ్)లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తయారీ కేంద్రం నందు కారా, స్వీట్స్ తయారు చేసే పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం, ఫుడ్ హ్యాండ్లర్స్ సరైన పరిశుభ్రతను పాటించకపోవడం, హెయిర్ క్యాప్స్, హ్యాండ్ గ్లౌజ్ ఉపయోగించకపోవడం, తుప్పు పట్టిన యంత్రాలను ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించడం, గోడలు మరియు పైకప్పులో కూడిన బూజు పట్టి ఉండడం, కాలం చెల్లిన బిస్కెట్స్, ఇతర కన్ఫెక్షనరీ పదార్థాలు, శనగపప్పు లాంటివి గుర్తించడం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే సుమారు రెండు లక్షలు నలభై వేల రూపాయల విలువగల1800 కిలోల కాలం చెల్లిన శనగపప్పు, సుమారు లక్షల 50 వేల రూపాయల విలువ గల లేబుల్ డిఫెక్ట్స్ కలిగినటువంటి ఇతర కన్ఫెక్షనరీ ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ప్రకారం సీజ్ చేసి నోటీసులు జారీ చేయడం జరిగింది మరియు అనుమానిత శాంపిలను సేకరించి హైదరాబాద్ లో గల ల్యాబ్ కి పంపడం నివేదిక ఆధారంగా కల్తీ అనే నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు మరియు ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి, నిలువ చేసి,రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## కే హాబ్ నూతన డైరెక్టర్ గా జ్యోత్స్న నియామకం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ కే %-% హబ్ డైరెక్టర్ గా, రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి. సవితా జ్యోత్స్నను ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు, ఆచార్య జ్యోత్స్న విశ్వవిద్యాలయ రుసా నోడల్ ఆఫీసర్ సమన్వయంతో పని చేయాలనీ ఆ ఉత్తర్వులులో పేర్కొన్నారు. పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య సవితా జ్యోత్స్న ను అబినందించారు.

## మాతృ మరణాలు జరుగ కుండా చర్యలు చేపట్టాలి

డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మాతృ మరణములు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం అందరి బాధ్యత అని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ పేర్కొన్నారు. మంగళవారం కార్యాలయంలో 2024-25 సంవత్సరంలో హనుమకొండ జిల్లాలో సంభవించిన రెండు మాతృ మరణాలను ఈరోజు నిర్వహించిన మ్యాటర్నల్ డెత్ రివ్యూ కమిటీ సమావేశంలో సమీక్షించడం జరిగింది. సోమిడి మరియు శాయంపేట పరిధిలోని గట్ల కనపర్తిలో జరిగిన మాతృ మరణాలకు గల కారణాలు ఈ సమావేశంలో సమీక్షించడం జరిగింది. ఈ సమీక్షల ముఖ్య ఉద్దేశం మాతృ మరణాలకు కారణం తెలుసుకొని ఇకముందు అలాంటి వి జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలని, అలాగే గుర్తించిన లోపాలను సరిదిద్దడం అని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సంబంధిత డాక్టర్లు గెనకాలజిస్ట్ ల, ఫిజీషియన్ల సమక్షంలో ఈ సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జీఎంహెచ్ ప్రొఫెసర్ డా.రాజేశ్వరి, సీకేఎం డాక్టర్ స్వప్న, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఎమ్మినైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల, ఫిజీషియన్ డా. ఆశాలత,డా.నిఖిల, డా. సాయి కృష్ణ డాక్టర్ అనిత, ఎస్ఓ ప్రసన్నకుమార్, డెమో అశోక్ రెడ్డి, విజయలక్ష్మి, సురేఖ సుప్రియ, ఏన్యంలు,ఆశాలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ఆధారంగా భూ సమస్యల పరిష్కారం





పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టం ఆధారంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం సర్వాపూర్, ముస్త్యాలపల్లి గ్రామాల లో భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులను అధికారులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుకు జిల్లాలో నడికూడ మండలాన్ని ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. రెవెన్యూ సదస్సులో రైతులు అందించే విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో 1954లో కాస్ర పహాణి ద్వారా భూ రికార్డులకు సంబంధించి బేస్ డాక్యుమెంట్ ఉండేదన్నారు. 2020 లో ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. గతంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేదిగా కొత్తగా తీసుకువచ్చిన ధరణి చట్టం ఉండాలి కానీ దాని ద్వారా భూ సమస్యలు ఇంకా ఎక్కువ అయ్యాయని అన్నారు. ధరణి చట్టం గ్రామాలలో భూ సమస్యలు కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైందన్నారు. గతంలో భూ రికార్డులలో పట్టాదారులు ఉన్నప్పటికీ ఖాస్తు కాలమ్ లో అనుభవదారు కాలమ్ ఉండేదన్నారు. ధరణి అమల్లోకి వచ్చిన తర్వాత అనుభవదారు కాలమ్ ను తీసేసారని అన్నారు. అనుభవదారు కాలమ్ తీసివేయడం పెద్ద తప్పిదమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రావడానికి రైతులు ప్రధాన భూమిక పోషించారని అన్నారు. పైలెట్ గా ఎంపికైన నడికూడ మండలంలో రైతులు సూచించిన సమస్యలను క్రోడీకరించి ఈ నెల చివరినాటికి ఈ గ్రామాలకు సంబంధించి భూ సమస్యలను తహసిల్దార్ ఆర్డీవోలు తగిన పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. సర్వేయర్లు లేకపోవడంతో అనేక చోట్ల సర్వే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీనిలో భాగంగానే ప్రత్యేకంగా సర్వేయర్లను నియమిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం కావాలన్నారు. 1954 లో వచ్చిన కాస్రా పహాని బేస్ గా ఉందో అదేవిధంగా భూభారతి చట్టం భూ సమస్యల నమస్కారానికి బేస్ గా ఉండాలనేది ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు పెట్టుకున్న రైతులకు వారి చుట్టుపక్కల ఉన్నవారికి నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారించి నెలాఖరు వరకు పరిష్కారమవుతాయన్నారు. పైలెట్ మండలంలో ఉన్న నడికూడ మండలంలో 90 శాతం వరకు భూ సమస్యలు నెలాఖరు వరకు పరిష్కారమవుతాయన్నారు. మిగిలిన 10 శాతం సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. సమస్యలు ఉన్న రైతులు అర్జీలను అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, నడికూడ తహసిల్దార్ నాగరాజు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ షిఫ్ట్ పరీక్షల వివాదం... కేంద్రానికి సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ : నీట్ పిజి 2025 పరీక్ష రెండు షిఫ్టల నిర్వహణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీనిపై సోమవారం అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఈ పిటిషన్లపై కేంద్రం ఇతర సంబంధిత పక్షాలకు నోటీసులు వెలువరించింది. తమ వివరణ ఇచ్చుకోవాలని ఆదేశించింది. ఇటీవలే కేంద్ర విద్యాశాఖ పిజి నీట్‌ను రెండు దశలుగా నిర్వహించాలని నిర్ణయించింది. సంబంధిత నోటిఫికేషన్‌ను వెలువరించింది. అయితే ఈ పరీక్షను జూన్ 15వ తేదీన ఒకే ఒక్క దశలో నిర్వహించాలని , అభ్యర్థులు పారదర్శక, సార్వత్రిక సముచిత రీతిలో పరీక్షలు రాసేందుకు ఈ సింగిల్ షిఫ్ట్ ఉపయోగపడుతుందని పిటిషనర్లు తెలిపారు. కాగా న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఏడుగురు మెడికల్ ప్రాక్టిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లను విచారించేందుకు అంగీకరించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# భారతీయ బిలియనీర్‌కు 5 ఏళ్ల జైలు శిక్ష..

దుబాయ్‌లో విలాసవంతమైన జీవితం గడుపుతున్న భారత బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి మనీలాండరింగ్ కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. తన రోల్స్ రాయిస్ కారు నంబర్ ప్లేట్‌ను రూ.60 కోట్లకు కొనుగోలు చేసిన సాహ్ని.. అతని కొడుకుతో సహా 32 మందికి కోర్టు శిక్ష విధించింది. ఇది మాత్రమే కాదు, దుబాయ్ కోర్టు అతనికి దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించింది. దీని అర్థం అతని జైలు శిక్ష పూర్తయినప్పుడు సాహ్ని దుబాయ్ వదిలి వెళ్ళవలసి ఉంటుంది. సాహ్ని గత ఏడాది ఫిబ్రవరిలో ఒక మోసం కేసులో అరెస్టయ్యాడు. సహానీపై యుఎఇ బ్యాంకు నుండి 10 కోట్ల దిర్హామ్‌ల రుణం తీసుకొని దుర్వినియోగం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ అభియోగాలను విచారించిన తర్వాత దుబాయ్ కోర్టు అతనికి 5 లక్షల దిర్హామ్‌ల (సుమారు రూ. 1.14 కోట్లు) జరిమానా కూడా విధించింది. దీనితో పాటు, 15 కోట్ల దిర్హామ్‌లను (సుమారు రూ. 344 కోట్లు) జప్తు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. సాహ్ని పెద్ద కొడుకు కూడా మోసం, మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి శిక్ష అనుభవించాడు. సాహ్నిని దుబాయ్‌లో అబూ సబా అని కూడా పిలుస్తారు. భారత సంతతికి చెందిన ఈ బిలియనీర్ దుబాయ్‌లోని =+ూ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని. అతని వ్యాపారం ఖూజు, అమెరికా, భారతదేశంతో సహా అనేక దేశాలలో విస్తరించి ఉంది. సహాని 1972లో కువైట్‌లో జన్మించారు. వాహనాల విడిభాగాలను అమ్మడం ద్వారా తన వ్యాపారాన్ని ప్రారంభించారు. అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద వ్యాపారాన్ని ప్రారంభించారు. ఒక అంచనా ప్రకారం,




సాహ్నికి దాదాపు వి2 బిలియన్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. 2016లో సహానీ నంబర్ ప్లేట్‌ను కొనుగోలు చేయడంతో అతని పేరు వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తన రోల్స్ రాయిస్ కారుకు డీ5 నంబర్ ప్లేట్‌ను 3.3 కోట్ల దిర్హామ్‌లకు (సుమారు రూ. 60 కోట్లు) కొన్నాడు. ఈ ధర కారు ధర కంటే చాలా రెట్లు ఎక్కువ. తన దగ్గర దుబాయ్, అబుదాబి నంబర్లతో 5 కార్లు ఉన్నాయని, వాటన్నిటి ధర కారు ధర కంటే ఎక్కువ అని ఆయన స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇది మాత్రమే కాదు, అతని దగ్గర చెడు దృష్టి నుండి తప్పించుకోవడానికి ఒక నల్లటి బుగట్టి కారు కూడా కొన్నాడు. 2006 సంవత్సరంలో తన కారు నంబర్ ప్లేట్‌లో రెండు అంకెలు ఉన్నందున తనకు లైసెన్స్ రాలేదని అతను ఇంత ఖరీదైన నంబర్ ప్లేట్ కొనడానికి కారణమని చెప్పాడు. అందుకే అతను ఇప్పుడు సింగిల్ డిజిట్ నంబర్ ప్లేట్‌ను ఏర్పాటు చేసుకున్నాడు.

## నాలుగో స్థానానికి తగ్గిన హ్యుండాయ్




భారత ఆటోమొబైల్ రంగంలో చాలా కాలం రెండో అతిపెద్ద సంస్థగా కొనసాగిన హ్యుందారు మోటార్ ఇండియా అనుహ్యంగా తన మార్కెట్ వాటాను కోల్పోయింది. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమోటివ్ డీలర్స్ ఆసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) గణంకాల ప్రకారం.. హ్యుందారు మోటార్స్‌ను అధిగమించి మహీంద్రా అండ్ మహీంద్రా రెండో స్థానంలోకి వచ్చింది. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ మార్కెట్ వాటా 40 శాతం దిగువకు పడిపోయింది. టాటా మోటార్స్ మాత్రం యథాతథంగా మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దేశీయంగా 3.49 లక్షల పాసింజర్ వాహనాలు విక్రయాలు నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 3.44 లక్షల వాహన విక్రయాలతో పోలిస్తే 1.55 శాతం పెరుగుదల ఉంది. కాగా.. మారుతీ సుజుకీ గడిచిన ఏప్రిల్‌లో 1,38,021 యూనిట్లను విక్రయించి 39.44 శాతం మార్కెట్ వాటాకు పరిమితమయ్యింది. గతేడాది ఇదే నెలలో 40.39 మార్కెట్ వాటాను కలిగి ఉంది. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం) వేగంగా రెండో స్థానంలోకి వచ్చింది. ఈ సంస్థ ఏప్రిల్‌లో 48,405 వాహనాలు విక్రయించి 13.83 శాతం మార్కెట్ వాటాను సాధించి.. రెండో స్థానంలో నిలిచింది. ఇంతకాలం రెండో స్థానంలో ఉన్న హ్యుందారు ఏప్రిల్‌లో 43,642 యూనిట్ల అమ్మకాలతో 12.47 శాతం మార్కెట్ వాటాతో నాలుగో స్థానానికి పరిమితమైంది.

## పతనావస్థలో డాలర్ వారెన్ బఫెట్ వెల్లడి



అమెరికా డాలర్ పతనావస్థలో ఉందని ప్రముఖ బిలియనీర్, బెర్క్‌షైర్ హాత్వే సిఇఒ వారెన్ బఫెట్ అన్నారు. శనివారం జరిగిన బెర్క్‌షైర్ హాత్వే 60 వార్షిక వాటాదారుల సమావేశంలో బఫెట్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డాలర్ డీలా పడుతోందన్నారు. "ఒక దేశంగా మనకు ఎప్పుడూ చాలా సమస్యలు ఉంటాయి. కానీ ఇది మాత్రం మనమే తెచ్చుకున్న సమస్య. అమెరికా ఆర్థిక విధానాలు, వాణిజ్య విధానం వంటివన్నీ డాలర్ మీద ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి." అని బఫెట్ పేర్కొన్నారు. పెట్టుబడిదారులు కేవలం యుఎస్ డాలర్ మీద మాత్రమే కాకుండా, ఇతర కరెన్సీలలో కూడా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. అమెరికాలో ఆర్థిక లోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం కాకుండా ఉందన్నారు. ఈ పరిస్థితి ఇంకా ఎన్ని సంవత్సరాలు కొనసాగుతుందో అంచనా వేయలేకపోతున్నామని చెప్పారు. అమెరికా చాలా కాలంగా భరించలేని ఆర్థిక లోటుతో పని చేస్తోందన్నారు. ఇది ప్రస్తుతం నియంత్రించలేని స్థాయికి చేరిందన్నారు. వారెన్ బఫెట్ త్వరలోనే తన సిఇఒ పదవీని వీడనున్నారు. తన పదవీ విరమణ ప్రణాళికలను ప్రకటిస్తూ.. 2025 చివరి నాటికి ఆ పదవి నుంచి వైదొలుగుతానని వాటాదారుల సమావేశంలో వెల్లడించారు. తన రెండో కుమారుడు హువర్డ్ బఫెట్ కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని చెప్పారు. గ్రెగ్ అబెల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. తన పదవీ విరమణ, గ్రెగ్‌ను సిఇఒగా నియమించాలనే నిర్ణయాలు తన కుటుంసభ్యులకు తప్పా గ్రెగ్‌కు కూడా తెలియదన్నారు.

## కారులో తిప్పుతూ.. బాలికపై లైంగిక దాడి

ఫరీదాబాద్ : కారులో తిప్పుతూ.. ఓ మైనర్ బాలికపై దుండగులు రెండుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం శనివారం హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. పదో తరగతి చదువుతున్న ఓ బాలిక శనివారం ఉదయం తన సోదరుడిని స్కూల్ వద్ద వదిలి, తాను పాఠశాలకు వెళ్తున్నది. ఈ క్రమంలో స్కూల్ వద్ద ఆగి ఉన్న కారులో కూర్చున్న వ్యక్తి.. ఆమె కారు వద్దకు రాగానే.. అద్దం ఓపెన్ చేసి.. తనను కారు లోపలికి లాగేశాడు. వెంటనే కారును నడుస్తుండగానే అందులో ఉన్న మరో వ్యక్తి మైనర్ బాలికపై రెండుసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. రోజంతా ఆ బాలికను కారులో తిప్పారు. స్కూల్ ముగిసే సమయానికి గ్రామ సమీపంలో కారును ఆపి ఆ బాలికను కారులో నుంచి తోసేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని బాలికను బెదిరించారు. అయితే బాలిక ఇంటికి చేరగానే తల్లిదండ్రులకు విషయం చెప్పింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## మహీంద్రా లాభంలో 13.5 వృద్ధి

దేశీయ వాహన తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా మార్చి 31వ తేదీతో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.3,541,85 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,124.94 కోట్లతో పోల్చితే లాభం 13.34 శాతం పెరిగింది. ఆటో, వ్యవసాయ పరికరాల రంగాలు ప్రదర్శించిన అద్భుత పురోగతి ఇందుకు కారణం. కాగా ఇదే కాలంలో కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.35,373.34 కోట్ల నుంచి రూ.42,585.67 కోట్లకు చేరింది. ఆటో విభాగంలో అమ్మకాలు 18 శాతం పెరిగి 2.53 లక్షల యూనిట్లకు చేరాయని ఆటోమోటివ్, వ్యవసాయ పరికరాల విభాగం సీఈఓ రాజేష్ జెజూరికర్ తెలిపారు. ఆదాయంలో ఎస్‌యూవీ అమ్మకాల వాటా 3.10 శాతం, ఎల్‌సీవీల వాటా 4.80 శాతం పెరిగినట్టు చెప్పారు. ట్రాక్టర్ల విభాగంలో జీవితకాల గరిష్ఠ స్థాయిలో 41.2 శాతంమార్కెట్ వాటా సాధించామన్నారు. మొత్తం త్రైమాసిక వ్యయాలు రూ.39,113.61 కోట్లుగా నమోదయ్యాయని తెలిపారు. త్రైమాసికంలో మొత్తం 2,53,028 వాహనాలు విక్రయించినట్టు చెప్పారు. ఇదిలా ఉండగా మార్చి 31వ తేదీతో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,58,749.75 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.14,073.17 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించినట్టు గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అమర్‌జ్యోతి బారువా చెప్పారు. కాగా కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఒక్కో షేరుపై రూ.25.30 తుది డివిడెండును ప్రకటించింది. కార్ల తయారీకి కొత్త ప్లాంట్: ప్రయాణికుల వాహనాల తయారీ కోసం కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు కంపెనీ ప్రకటించింది. 2028 మార్చి నాటికి ఈ ప్లాంట్ పని ప్రారంభిస్తుందని జెజూరికర్ తెలిపారు. అది పూర్తిగా భవిష్యత్ దృక్పథంతో, అధునాతన టెక్నాలజీలతో నిర్మించే అతి పెద్ద ప్లాంట్ అని ఆయన చెప్పారు. ప్రస్తుతానికి ఆ ప్లాంట్‌ను ప్రయాణికుల వాహనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని వాహనాల తయారీకి కూడా అవకాశాలు కల్పించే అంశం పరిశీలించవచ్చునని ఆయన తెలిపారు. ఏ ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నది ఇంకా నిర్ణయించలేదని, ఇందు కోసం వివిధ రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్న పెట్టుబడి సబ్సిడీలు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామని ఆయన వెల్లడించారు. అయితే ఇందుకు అవసరం అయిన నిధులను మాత్రం పెట్టుబడి వ్యయాల్లో కేటాయించామని ఆయన తెలిపారు.

## బంగారు బీమా అంటే ఏమిటి..?




బంగారం అంటే అందరికి ప్రేమే. మహిళలు బంగారంపై ఎంతో మక్కువ చూపిస్తుంటారు. అయితే ప్రతి ఇంట్లో బంగారం ఉంటుంది. కానీ దొంగతనానికి గురి కావడమే.. లేక పోగొట్టుకుంటామోనో భయం కూడా ఉంటుంది. అందుకు పసిడి విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటారు. గత నెలలో బంగారం ధర 10 గ్రాములకు లక్ష రూపాయలకు చేరుకుని రికార్డు సృష్టించింది. దీని మెరుగైన రాబడి కారణంగా ఇది పెట్టుబడికి మంచి ఎంపికగా భావిస్తారు. ఇక భారతదేశంలో ఇది పెట్టుబడి సాధనం మాత్రమే కాదు, ప్రజల మనోభావాలు కూడా దానితో ముడిపడి ఉన్నాయి. బంగారం ధర భారీగా పెరిగినప్పటికీ, పండుగలు లేదా వివాహాల సందర్భంగా ప్రజలు బంగారంలో పెట్టుబడి పెడతారు. ఎందుకంటే ఈ సమయంలో బంగారం కొనడం శుభప్రదంగా భావిస్తారు. మనం బంగారం కొంటాము, కానీ దాని భద్రత గురించి ఎప్పుడూ ఆందోళన ఉంటుంది. మీరు బంగారం దొంగతనం అవుతుందనే భయం ఉంటే బంగారు బీమా మంచి ఎంపిక అవుతుంది. నేడు మనం ప్రతి విలాసవంతమైన వస్తువుకు బీమా చేస్తున్నట్లే, బంగారానికి కూడా బీమా చేయవచ్చు. ఈ బీమాను బంగారు కంపెనీ లేదా ఇతర బీమా కంపెనీలు అందిస్తాయి. బంగారు బీమా తీసుకోవడం ద్వారా, బంగారం దొంగిలించబడుతుందని లేదా పోతుందని మీరు భయపడాల్సిన అవసరం లేదు. మీరు కొనుగోలు చేస్తున్న ఆభరణాల వ్యాపారి నుండి కూడా బీమా గురించి సమాచారాన్ని పొందవచ్చు. అయితే, దీని కోసం మీరు ప్రత్యేక ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. దీనితో పాటు, మీరు వేరే కంపెనీ నుండి బీమా తీసుకున్నప్పటికీ మీరు ప్రీమియం మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. మీరు బంగారు బీమా తీసుకుంటుంటే, అవసరమైనప్పుడు దాన్ని క్లెయిమ్ చేయగలిగితేనే అది ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తుంచుకోండి. దీన్ని క్లెయిమ్ చేస్తున్నప్పుడు మీ నుండి కొన్ని ముఖ్యమైన పత్రాలు అడగబడవచ్చు. వీటిలో బంగారు ఆభరణాల సరైన బిల్లును కలిగి ఉండటం చాలా ముఖ్యం. అందుకే మీరు బంగారం కొన్నప్పుడల్లా సరైన బిల్లుపై మాత్రమే కొనండి. దీనితో పాటు మీరు ఆభరణాల ఫోటోను రుజువుగా చూపించవచ్చు. ధృవీకరణ తర్వాత మాత్రమే మీరు క్లెయిమ్ మొత్తాన్ని పొందవచ్చు.

## రాహుల్‌గాంధీ పౌరసత్వ పిటిషన్‌ని కొట్టివేసిన అలహాబాద్ హైకోర్టు

న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిల్‌ను అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ సోమవారం కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యల వివరాలను సమర్పించాలని విచారణ సందర్భంగా లక్నో బెంచ్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం కేసును కొట్టివేసింది.రాహుల్ గాంధీ భారతదేశం, బ్రిటన్ పౌరసత్వాలను కలిగి ఉన్నారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 84 (ఎ) ప్రకారం ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడంటూ కర్ణాటకకు చెందిన బిజెపి కార్యకర్త విఘ్నేష్ శిశిర్ ఈ పిల్‌ను దాఖలు చేశారు. గత విచారణలో రాహుల్ గాంధీ భారతీయ పౌరుడా? కాదా అనే విషయంపై హోం మంత్రిత్వశాఖ సమర్పించిన నివేదిక పట్ల కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. రాహుల్‌గాంధీకి ద్వంద్వ పౌరసత్వం ఉందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై స్పష్టమైన సమాధానమివ్వాలని.. సవరించిన నివేదిక సమర్పించడానికి కోర్టు ప్రభుత్వానికి 10 రోజుల గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే.



# లక్నో కెప్టెన్‌గా అన్‌క్యాప్డ్ ప్లేయర్..?




ఐపీఎల్ 2025లో చాలా జట్లు కొత్త కెప్టెన్లతో మైదానంలోకి దిగాయి. వీటిలో చాలా జట్లు కొత్త కెప్టెన్‌తో చాలా బాగా ఆడాయి. కొంతమంది కెప్టెన్లు సగటు ప్రదర్శనతో చిరాకు తెప్పించగా.. మరికొందరు పర్వాలేదనిపించారు. అయితే, బ్యాటింగ్‌లో చాలా పేలవంగా రాణించిన కెప్టెన్.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రోల్స్ బారిన పడ్డాడు. ఈ ఆటగాడిని జట్టు వచ్చే సీజన్‌లో విడుదల చేస్తుందని అంతా భావిస్తున్నారు. కొత్త ఆటగాడిని కెప్టెన్‌గా నియమిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఐపీఎల్ 2026లో ఎల్ఎస్‌జీ రిషబ్ పంత్ పై రూ. 27 కోట్ల పందెం వేసిన విషయం తెలిసిందే. కానీ, పంత్ బ్యాట్‌తో తన ప్రదర్శనలో సగం కూడా చూపించలేకపోయాడు. అతని జట్టు ఖచ్చితంగా మంచి ప్రదర్శన ఇచ్చింది. కానీ, పంత్ పేలవమైన బ్యాటింగ్ జట్టు ఓటమికి కారణమవుతోంది. అతను బలహీనమైన లింక్‌గా మారుతున్నాడు. ఈ కారణంగానే లక్నో అతన్ని వచ్చే సీజన్‌లో విడుదల చేయవచ్చు. అతను విడుదలైతే ఆయుష్ బదోని లక్నో కమాండ్ పొందవచ్చు అని తెలుస్తోంది. దీనికి కారణం అతని అద్భుతమైన బ్యాటింగ్. ఐపీఎల్ 2025 లో రిషబ్ పంత్ చెత్త ఆటను చిరాకు తెప్పిస్తుండగా, ఆయుష్ బదోని సున్నితమైన ఇన్నింగ్స్ ఆడుతూ అభిమానుల హృదయాలను దోచుకుంటున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతమైన వైఖరి కనిపిస్తుంది. అతనికి కెప్టెన్సీ అనుభవం కూడా ఉంది. దేశవాళీ క్రికెట్‌లో ఆయుష్ ఢిల్లీకి కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఇక టీ20లో అతని కెప్టెన్సీ గురించి మాత్రమే మాట్లాడుకుంటే, అది అద్భుతంగా ఉంది. ఇటీవల జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో అతను ఢిల్లీ జట్టుకు నాయకత్వం వహించాడు. 7 మ్యాచ్‌లలో 6 విజయాలు సాధించాడు. ఐపీఎల్ 2025లో ఆయుష్ బదోని ప్రదర్శన గురించి మాట్లాడుకుంటే, గత 5 మ్యాచ్‌లలో, అతని బ్యాట్ నుంచి పరుగుల వర్షం కురుస్తోంది. అతని స్కోర్‌లను ఓసారి పరిశీలిస్తే, 74 (40), 35 (22), 36 (21), 50 (34), 27 (17) పరుగులు చేశాడు. దీంతో అతని స్థిరత్వాన్ని అంచనా వేయవచ్చు. ఐపీఎల్ 2025లో, అతను 11 మ్యాచ్‌ల్లో 36 సగటు, 150 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 326 పరుగులు చేశాడు.

## ధర్మశాలలో దంచికొట్టిన పంజాబ్




యువ ఆటగాడు ప్రభ్‌సిమ్రన్ సింగ్(91) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించి లఖ్‌నవూ బౌలర్లను ఉతికి ఆరేశాడు. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై బ్యాటర్లు చెలరేగడంతో లఖ్‌నవూ ముందు భారీ టార్గెట్ ఉంచింది. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు ఆదివారం తలబడ్డాయి. టాస్ గెలిచిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో పంజాబ్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. తొలి ఓవర్‌లోనే ప్రియాంశ్ ఆర్యను అవుట్ చేసి ఆకాశ్ సింగ్ షాకిచ్చాడు. అయితే ఆ తర్వాత లఖ్‌నవూ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (48 బంతుల్లో 91) తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (45), జాస్ ఇంగ్లిస్ (30) సహకరించారు. చివర్లో శశాంక్ సింగ్ (33 నాటౌట్) కీలక పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో ఆకాశ్ సింగ్, దిగ్వేష్ రాఠీ రెండేసి వికెట్లు తీశారు. ప్రిన్స్ యాదవ్ ఒక వికెట్ తీశాడు. 237 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన లఖ్‌నవూ 27 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ ఐదు బంతులు ఎదుర్కొని ఖాతాతెరవకుండానే వెనుదిరిగాడు. అర్ష్‌దీప్ వేసిన బంతిని గాలిలోకి లేపడంతో వథేరా క్యాచ్ అందుకున్నాడు. మూడో ఓవర్‌లో అర్ష్‌దీప్ లఖ్‌నవూకు మరోషాక్ ఇచ్చాడు. మార్‌క్రమ్(13)ని అవుట్ చేశాడు. నికోలస్ పూరన్(6)ను అర్ష్‌దీప్ ఎల్‌బిడబ్ల్యూగా అవుట్ చేశాడు. రిషబ్ పంత్ 18 పరుగులకే ఔటయ్యాడు. తొమ్మిది ఓవర్లకు 71/4. మిల్లర్(10), బదోని (17) పరుగులతో క్రీజులో ఉన్నారు.

## ఇరు జట్లకూ కీలకం

వరుస విజయాలతో జోరుమీదున్న ముంబై ఇండియన్స్ జరిగే కీలక పోరులో గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచి రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. గుజరాత్ కూడా విజయమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఇరు జట్లు ఏడేసి విజయాలతో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లే పరిస్థితి ఉంది. ముంబై చివరగా ఆడిన ఆరు మ్యాచుల్లోనూ గెలిచి జోరుమీదుంది. ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, లక్నో, రాజస్థాన్ వంటి బలమైన జట్లను ఓడించి ముంబై ఈ సీజన్‌లో పెను ప్రకంపనలు సృష్టించింది. గుజరాత్‌పై కూడా గెలిచి ప్లేఆఫ్ అవకాశాలను మరింత మెరుగు పరుచుకోవాలనే లక్షంతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ముంబై సమతూకంగా ఉంది. రాజస్థాన్‌తో జరిగిన కిందటి మ్యాచ్‌లో 100 పరుగుల తేడాతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకుంది. ఓపెనర్లు రికెల్టన్, రోహిత్ శర్మలు ఫామ్‌లో ఉండడం జట్టుకు అతి పెద్ద ఊరటగా చెప్పాలి. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ ఇద్దరు జట్టుకు శుభారంభం అందిస్తున్నారు. ఈసారి కూడా వీరి నుంచి మెరుగైన ఆరంభాన్ని జట్టు ఆశిస్తోంది. రోహిత్ ఫామ్‌ను అందుకోవడం జట్టుకు కలిసి వచ్చే అంశంగా మారింది. ముంబై విజయాల్లో రోహిత్ చాలా కీలక పాత్ర పోషిస్తున్నాడు. సూర్యకుమార్ యాదవ్ కూడా జట్టుకు అండగా నిలుస్తున్నాడు. సూర్య కూడా నిలకడైన బ్యాటింగ్‌తో జట్టు విజయాల్లో తనవంతు సహఖారం అందిస్తున్నాడు. ఈసారి కూడా అతనిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్య, విల్ జాక్స్, నమన్ ధిర్ తదితరులతో ముంబై బ్యాటింగ్ చాలా పటిష్టంగా ఉంది. దాదాపు ప్రతి బ్యాటర్ ఫామ్‌లో ఉండడంతో ముంబై వరుస విజయాలతో ముందుకు దూసుకు పోతోంది. ఇక ట్రెంట్ బౌల్ట్, కర్ణ్ శర్మ, దీపక్ చాహర్, బుమ్రా, హార్దిక్‌లతో బౌలింగ్ కూడా బాగానే కనిపిస్తోంది. ఇటు బ్యాటింగ్, అటు బౌలింగ్ విభాగాల్లో సమతూకంగా ఉన్న ముంబై ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.







## సన్‌రైజర్స్‌కు వర్షం దెబ్బ

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఢిల్లీని కట్టడి చేసి మరో విజయానికి చేరువైందనుకున్న దశలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఢిల్లీ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడం సులువే అనుకున్న దశలో ఉప్పల్‌లో భారీ వర్షం ముంచెత్తింది. ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్ ముగిసిందో లేదో చినుకులు మొదలయ్యాయి. ఆ చినుకులు కాస్తా కొద్దిసేపటికే భారీ వర్షంగా మారింది. దీంతో పిచ్‌ను కవర్లతో కప్పేశారు. సొంత గడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్లు రెచ్చిపోయారు. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ నడ్డి విరిచారు. తొలుత సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(3/19) మూడు వికెట్లతో టాప్ ఆర్డర్ నడ్డి విరగ్గొట్టగా.. ఉనాద్కట్(1/13) ఫామ్‌లో ఉన్న డేంజరస్ బ్యాటర్ కేఎల్ రాహుల్(10)ను ఔట్ చేసి ఢిల్లీని పీకల్లోతు కష్టాల్లో నెట్టాడు. దీంతో ఢిల్లీ 62 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఆ దశలో ట్రిస్టన్ స్టబ్స్(41 నాటౌట్) ఇంప్యాక్ట్ ప్లేయర్ అశుతోష్ శర్మ(41)లు ఢిల్లీని ఆదుకున్నారు. డెత్ ఓవర్లలో ఈ జోడీ హైదరాబాద్ బౌలర్లను ఉతికేస్తూ బౌండరీలు రాబట్టి స్కోర్‌బోర్డును 100 పరుగులు దాటించింది. ఏడో వికెట్‌కు వీరు 66 పరుగులు జోడించి గౌరవప్రదమైన స్కోర్ అందించారు. మలింగ వేసిన 20వ ఓవర్లో స్టబ్స్ ఫోర్ బాది ఢిల్లీ స్కోర్‌ను 133 పరుగులకు చేర్చాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో కమిన్స్‌కు మూడు, ఉనాద్కట్, హర్షల్ పటేల్, ఈషన్ మలింగకు ఒక్కో వికెట్ దక్కాయి.

## యుద్ధానికి రెడీ

న్యూఢిల్లీ : పాక్‌తో యుద్ధం జరిగితే లేదా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే మనం జనం ఏ విధంగా స్పందించాలి? దాడుల నుంచి ఏ విధంగా తట్టుకోవాలి? ఎటువంటి రక్షణ చర్యలకు దిగాలి? అనే విషయాలపై ఈ నెల 7వ తేదీ బుధవారం సామూహిక జాగ్రత్త చర్యలు అంటే మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్రం రాష్ట్రాలకు తాజాగా ఆదేశాలు వెలువరించింది. కేంద్ర హోం మంత్రిత్వశాఖ తరపున ఈ మాక్ డ్రిల్స్‌కు సూచనలు వెలువడ్డాయి. ఇది సలహాపూరిత చర్య అని, ప్రజలను అన్ని విధాలుగా సమాయత్తం చేసేందుకు ఈ డ్రిల్స్ అవసరం అని కేంద్రం రాష్ట్రాలకు పంపించిన లేఖలలో తెలిపారు. ఈ డ్రిల్స్ చేపడుతారు. ఇందులో భాగంగానే ముందు వైమానిక దాడుల సంబంధిత సైరన్స్ వెలువరించడం, దీనికి అనుగుణంగా జనం తమను తాము రక్షించుకోవడం వంటి వాటిపై నమూనా ప్రదర్శనలు ఉంటాయి. భారత్‌లో ఎక్కువగా యుద్ధ వాతావరణం, దాడుల నేపథ్యం ఉండదు కాబట్టి అసాధారణ పరిస్థితి ఏర్పడితే ఏ విధంగా అప్రమత్తం కావల్సి ఉంటుందనేది కీలకం అవుతోంది. కొన్ని నిర్థిష్ట ప్రాంతాలలో టన్నెల్స్ ఏర్పాటు, వైమానిక దాడులు జరిగితే జనం వీటిలోకి చేరుకోవడం, వదంతులు నమ్మకుండా కలిసికట్టుగా ఉండటం వంటి వాటిని ఈ డ్రిల్స్‌లో తెలియచేస్తారు. బ్లాకౌట్లు, కీలక స్థావరాల రక్షణ, ప్రజలను తరలించడం వంటి వాటిపై రిహార్సల్స్ చేపడుతారు. పహల్గాం దాడుల తరువాత భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్రస్థాయి ఉద్రిక్తత నెలకొంది. అన్ని రకాల సంబంధాలు తెగిపొయ్యాయి. ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తరచూ భద్రతా రక్షణ ఉన్నతాధికారులతో సమీక్షలు జరుపుతున్నారు. ఎప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రదాడులకు ప్రతి చర్య ఉంటుందని ప్రధాని మోడీ, రక్షణ మంత్రి పదేపదే పాకిస్థాన్‌కు హెచ్చరికలు వెలువరిస్తున్నారు. ఈ దశలోనే మనం మనం రక్షించుకునేందుకు అవసరం అయిన మాక్ డ్రిల్స్ అత్యవసరం అని లేఖలలో రాష్ట్రాలకు కేంద్రం తెలిపింది. శత్రువులు ఊహించని స్థాయిలో ఉంటాయని ప్రధాని తెలిపారు. భూమి అంచుల్లో శత్రువు ఉనికి ఎక్కడున్నా పసికట్టి పనిపట్టి తీరుతామని ఉగ్రవాదులకు హెచ్చరికలు వెలువరించారు. ఇక యువకులు, విద్యార్థులు యుద్ధం జరిగితే స్పందించడం, అవసరం బట్టి ప్రతిదాడికి దిగడం వంటి వాటిపై సూచనలు వెలువరిస్తారు. ప్రత్యేకించి సరిహద్దు రాష్ట్రాలలో అంటే పంజాబ్, కశ్మీర్, ఢిల్లీ ఇతర ప్రాంతాల్లో ఈ డ్రిల్స్‌కు ప్రాధాన్యతను ఇస్తారు.





## భారత జట్టులోకి వైభవ్ సూర్యవంశీ..

గత సంవత్సరం భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించింది. ఆ సమయంలో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరిగింది. ఈ సంవత్సరం అక్టోబర్‌లో, టీమ్ ఇండియా ఆస్ట్రేలియా వెళ్లాల్సి ఉంది. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడేందుకు అక్కడకు వెళ్లనుంది. ఈ సిరీస్‌లో రెండు జట్ల మధ్య గట్టి పోటీ కనిపిస్తుంది. గత ఏడాది వన్డే సిరీస్‌లో తన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని  ఐపీఎల్ 2025 చివరి మ్యాచ్ మే 25న జరుగుతుంది. ఆ తర్వాత టీం ఇండియా ఆటగాళ్ళు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతూ కనిపిస్తున్నారు. ఈ కాలంలో, భారత క్రికెట్ జట్టు కూడా కొన్ని దేశాలలో పర్యటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఈ ఏడాది భారతదేశం విదేశీ పర్యటన కోసం ఆస్ట్రేలియాకు బయలుదేరాల్సి ఉంది. రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. దీనిలో చాలా మంది సీనియర్ ఆటగాళ్ళు తిరిగి రావొచ్చు. చాలా మంది ఆటగాళ్ళు కూడా అరంగేట్రం చేయవచ్చు. ఈ సిరీస్‌కు ముందు, ఈ సిరీస్‌లో భాగం కాగల 16 మంది సభ్యుల టీమ్ ఇండియా జట్టును పరిశీలిద్దాం.. గత సంవత్సరం భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించింది. ఆ సమయంలో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరిగింది. ఈ సంవత్సరం అక్టోబర్‌లో, టీమ్ ఇండియా ఆస్ట్రేలియా వెళ్లాల్సి ఉంది. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడేందుకు అక్కడకు వెళ్లనుంది. ఈ సిరీస్‌లో రెండు జట్ల మధ్య గట్టి పోటీ కనిపిస్తుంది. గత ఏడాది వన్డే సిరీస్‌లో తన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని రోహిత్ శర్మ కోరుకుంటున్నాడు. టీం ఇండియా స్టార్ బ్యాట్స్‌మెన్స్ శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్నారు. కానీ, ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే, ఇద్దరు ఆటగాళ్లకు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటిచ్చింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌లో ఇషాన్-కిషన్ తిరిగి వచ్చే అవకాశం లభిస్తుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఐపీఎల్‌లో ఇషాన్ కిషన్ బ్యాట్ నుంచి సెంచరీ కనిపించింది. అయ్యర్ బ్యాట్ కూడా మంటలు పుట్టిస్తోంది.

## టీమిండియాకు నయా ధోని దొరికేశాడోచ్..

సంజు శాంసన్ టీం ఇండియా తరపున టీ20లో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ పాత్రను పోషిస్తున్నాడు. రోహిత్ శర్మ పదవీ విరమణ తర్వాత అతను ఈ పాత్రలో కనిపిస్తున్నాడు. గత సంవత్సరం ఓపెనర్‌గా ఆడుతూ మూడు సెంచరీలు కూడా చేసిన సంగతి తెలిసిందే. కానీ, ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు ఆడిన ఇంగ్లాండ్ సిరీస్‌లో కేరళ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ విఫలమయ్యాడు. ఐపీఎల్‌లో కూడా అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఒకవైపు బ్యాట్‌తో ఇబ్బంది పడుతున్నా.. మరోవైపు వికెట్ కీపర్‌గా ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం గాయంతో ఐపీఎల్ నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, శాంసన్ స్థానానికి చెక్ పెట్టే ప్లేయర్ వచ్చేశాడు. దీంతో శాంసన్ ఇక టీమిండియాలో రీఎంట్రీ ఇవ్వడం సాధ్యం కాదని తెలుస్తోంది. బ్యాట్స్‌మన్‌గా ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టిస్తూ.. సంజు స్థానానికి ముప్పు కలిగించేందుకు సిద్ధమయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సంజు శాంసన్ ఐదు మ్యాచ్‌లు ఆడి 26, 5, 3, 1, 16 పరుగులు చేశాడు. ఇది మాత్రమే కాదు, అతను ఐపీఎల్ 2025 ను తుఫాన్ ఇన్నింగ్స్‌లతో ప్రారంభించాడు. కానీ, ఆ తర్వాత అతను ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడలేకపోయాడు. ఓ మ్యాచ్‌లో గాయపడ్డాడు. దీంతో ప్రస్తుతం దూరంగా ఉన్నాడు. ఒకవైపు, సంజుతో ఈ సమస్య ఉంటే.. మరోవైపు, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఐపీఎల్ 2025లో బాగా రాణిస్తున్నాడు. అతని బ్యాట్ నుంచి పరుగులు స్థిరంగా వస్తున్నాయి. ఈ 39 సగటును బట్టి అతని ప్రతిభను అంచనా వేయవచ్చు. ఈ గణాంకాలు టీ20 పరంగా టీమ్ ఇండియాలో సంజు సామ్సన్‌కు టెన్షన్‌ను పెంచబోతున్నాయి. ఎందుకంటే ఈ ఆటగాడికి అవకాశం వస్తే, అతను కూడా ఇదే తరహాలో రాణిస్తే, సంజు అవకాశాలు క్లోజ్ అయిపోతాయి. ఐపీఎల్ 2025లో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ మొత్తం ప్రదర్శనను పరిశీలిస్తే, అతను ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో, అతను 39 సగటు, 170 స్ట్రైక్ రేట్‌తో 437 పరుగులు చేశాడు. ఇప్పటివరకు అతని బ్యాట్ నుంచి 45 ఫోర్లు, 24 సిక్సర్లు వచ్చాయి. అతని అత్యధిక స్కోరు 91 పరుగులు. సంజు 7 మ్యాచ్‌ల్లో 37 సగటు, 139 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 224 పరుగులు చేశాడు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# తారక్ పుట్టిన రోజు.. డబుల్ ధమాకా?



మే నెల వచ్చిందంటే నందమూరి అభిమానుల ఉత్సాహం మామూలుగా ఉండదు. లెజెండరీ నటుడు సీనియర్ ఎన్టీఆరే కాక ఆయన మనవడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టింది కూడా ఈ నెలలోనే. తారక్ ప్రతి పుట్టిన రోజుకూ అభిమానుల కోసం ఏదో ఒక కానుక ఇచ్చేలా ప్లాన్ చేసుకుంటాడు. తన సినిమాలకు సంబంధించిన విశేషాలు బయటికి వస్తుంటాయి ఆ రోజే. ఈసారి తారక్ తన ఫ్యాన్స్ కోసం డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండడం విశేషం. ప్రస్తుతం తారక్ రెండు చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ మూవీ 'వార్-2' చిత్రీకరణ దాదాపుగా పూర్తి కాగా.. ప్రశాంత్ నీల్ మూవీ ఇటీవలే మొదలైంది. ఈ రెండు చిత్రాలూ మే 20న తారక్ పుట్టిన రోజుకు ట్రీట్స్ ఇవ్వబోతున్నట్లు సమాచారం. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమా గ్లింప్స్ రాబోతున్నట్లు ఇప్పటికే ఫైనల్ అయిపోయింది. టైటిల్‌తో ఒక పోస్టర్ రిలీజ్ చేయడంతో పాటు చిన్న వీడియో గ్లింప్స్ కూడా రిలీజ్ చేయబోతున్నారట. బాలీవుడ్లో ఇలా హీరోల పుట్టిన రోజుకు గ్లింప్స్ రిలీజ్ చేయడం తక్కువే కానీ.. తారక్ కోసం 'వార్-2' టీం ఆ పని చేయబోతోంది. మరి తారక్ ఫ్యాన్స్‌కు నచ్చేలా ఎలాంటి గ్లింప్స్ వదులుతారో చూడాలి. పాన్ ఇండియా స్థాయిలో రిలీజయ్యే రెండు ప్రెస్టీజియస్ మూవీస్‌కు సంబంధించి గ్లింప్స్ రాబోతుండడంతో మే 20న సోషల్ మీడియాలో తారక్ పేరు మార్మోగిపోవడం ఖాయం. హృతిక్ రోషన్ మరో హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిలిమ్స్ ప్రొడ్యూస్ చేస్తున్న'వార్-2' ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ప్రశాంత్ నీల్ సినిమా వచ్చే ఏడాది జూన్ 25న విడుదలవుతుందని ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# 'సిరివెన్నెల'కు న్యాయం చేయలేకపోయా



సిరివెన్నెల సీతారామశాస్త్రి అంటే త్రివిక్రమ్‌కు ఎంత అభిమానమో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. ఒక సినీ వేడుకలో ఆయన సిరివెన్నెల గురించి ఇచ్చిన స్పీచ్ ఎన్నో ఏళ్ల నుంచి యూట్యూ బ్‌లో కోట్ల కొద్దీ వ్యూస్ తెచ్చుకుంటోంది. సిరివెన్నెల గురించి అంతకంటే గొప్పగా ఇంకెవరూ మాట్లాడలేరు అనిపిస్తుంది ఆ స్పీచ్ చూస్తే. అందులోని మాటలు కల్ట్ స్టేటస్ తెచ్చుకున్నాయి. ఇప్పటికీ మీమ్స్‌లో, సినిమా డైలాగుల్లో త్రివిక్రమ్ మాటల్ని విరివిగా వాడుతుంటారు. కాగా సిరివెన్నెల మరణానంతరం ఓ టీవీ ఛానెల్ నిర్వహిస్తున్న 'నా ఉచ్ఛ్వాసం కవనం' కార్యక్రమానికి తాజాగా అతిథిగా వచ్చిన త్రివిక్రమ్.. మరోసారి తన అభిమాన గేయ రచయిత గురించి గొప్పగా మాట్లాడారు. సిరివెన్నెల రాసిన అనేక పాటల గురించి విశ్లేషించే ప్రయత్నం చేసిన త్రివిక్రమ్.. ఆయన సాహిత్యానికి చాలామంది దర్శకులు న్యాయం చేయలేకపోయారని.. అందులో తాను కూడా ఒకడినని చెప్పారు. 'జల్సా'లో బాగా పాపులర్ అయిన 'ఛలోరే..' పాట కోసం సిరివెన్నెల 30 వెర్షన్లు రాసినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. "నువ్వే కావాలి సినిమాలో అనగనగా ఆకాశం.. పాట రాసేటపుడు శాస్త్రి గారితో నా అనుబంధం బలపడింది. ఆయన రాసిన పాటలకు చాలామంది దర్శకులు న్యాయం చేయలేకపోయారు. నేను అయితే కచ్చితంగా న్యాయం చేయలేదనిపిస్తుంది. ఆయన పదాలకు సరిపడేలా చిత్రీకరించడం కుదరదు. అంత గొప్పగా ఉంటాయి. ఆయనకు సన్నివేశాన్ని వినిపించడానికి నాకు సిగ్గేసేది. ఆయన బాధ పడుతూ వినేవారు. కష్టంగా రాసేవారు. కానీ అందరూ ఆయన కంటే తెలివైన వారే అనుకుంటారు. ప్రేక్షకులకు అన్నీ తెలుసని వాళ్లను ఒప్పించాలి అనే భావనలో ఉండేవారు.

# వీరమల్లు వస్తే ఎవరికి టెన్షన్

హరిహర వీరమల్లు షూటింగ్ కు ముగింపుకొచ్చేసింది. సెట్స్ లో నిన్నటి నుంచి పవన్ కళ్యాణ్ హాజరు కావడంతో టీమ్ ఉత్సహంగా పరుగులు పెడుతోంది. మే ఎనిమిది లేదా తొమ్మిది తేదీల్లో గుమ్మడికాయ కొట్టడం దాదాపు ఫిక్స్. ఇక డబ్బింగ్ ఇతరత్రా కార్యక్రమాలు మూడో వారంలోగా పూర్తి చేయాలనేది టార్గెట్. ఇప్పుడు అసలు సవాల్ విడుదల తేదీ. మే 30 కింగ్ డమ్ ఉంది. ఒకవేళ అదే తేదీ కావాలనుకుంటే సితార సంస్థ వాయిదా వేసుకోవడానికి వెనుకాడదు. కాకపోతే వీలైనంత ముందుగా నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా కొత్త డేట్ ఏది వేసుకోవాలో విజయ్ దేవరకొండ టీమ్ ప్లాన్ చేసుకుంటుంది. లేదూ వీరమల్లు జూన్ మొదటి వారంలో రావాలంటే కమల్ హాసన్ తగ్ లైఫ్ ఉంది. దాని వల్ల తెలుగు వర్షన్ కొచ్చిన ఇబ్బందేం లేదు కానీ తమిళనాడు, కేరళలో పవన్ సినిమాని మార్కెట్ చేసుకోవడం, థియేటర్లు దక్కించుకోవడం కష్టమవుతుంది. పైగా బజ్ ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల వీరమల్లు ప్రమోషన్ల మీద దృష్టి పెట్టేందుకు అవసరమైనంత సమయం దక్కేలా చూసుకోవడం అవసరం. అలాంటప్పుడు కమల్ తో క్లాష్ ఎంతవరకు సేఫనేది రకరకాల సమీకరణాల మీద ఆధారపడి ఉంటుంది. అదే నెలలో కుబేర, కన్నప్పలు ఉన్నాయి. ఒకవేళ పవన్ వస్తానంటే నాగార్జున, మంచు విష్ణు ఎలా స్పందిస్తారో చూడాలి. ఎందుకంటే కన్నప్ప, కుబేరలు కూడా ఇప్పటికే విపరీతమైన జాప్యానికి గుర య్యాయి. ఇంతకన్నా లేట్ చేయడానికి లేదు. ఒకవేళ వీటిలో ఏదైనా లేదా హరిహర వీరమల్లు కనక జూన్ వద్దనుకుంటే మిగిలింది జూలై ఒక్కటే.





# బేబీ బంప్‌తో మెగా గ్లామర్

కియారా అద్వానీ.. బాలీవుడ్, తెలుగు సినిమాల్లో ప్రముఖ నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని అందుకున్న విషయం తెలిసిందే. ఫగ్లీ సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు ఎమ్ఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ, కబీర్ సింగ్, గుడ్ న్యూస్ వంటి సినిమాలతో స్టార్ హీరోయిన్ గా తన రేంజ్ ను పెంచుకుంది. ఇక తెలుగులో భరత్ అనే నేను, వినయ విధేయ రామ, గేమ్ ఛేంజర్ సినిమాల్లో నటించింది. కియారా నటనతో పాటు ఆమె అందం, స్టైల్‌తో అభిమానులను ఆకర్షిస్తుంది. మెట్ గాలా 2025లో కియారా తన బేబీ బంప్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె బంగారు రంగు టాప్, నలుపు గౌన్, తెల్లని క్లాత్‌తో అద్భుతంగా కనిపించింది. ఈ డ్రెస్‌ను గౌరవ్ గుప్తా డిజైన్ చేశారు. కియారా ఈ ఈవెంట్‌లో తన ప్రెగ్నెన్సీ గ్లోతో మరింత అందంగా కనిపించింది. ఆమె చేతుల్లో రింగ్స్, సింపుల్ నెక్లెస్ ఆమె లుక్‌ను హైలెట్ చేశాయి. కియారా 2023లో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. వీరి ప్రేమ శేర్‌షా సినిమా సెట్‌లో మొదలైంది. 2025 ఫిబ్రవరిలో వీరు తమ మొదటి బిడ్డను ఆశిస్తున్నట్లు ప్రకటించారు. ఇక కియారా ఇప్పటికే పలు సినిమాల షూటింగ్స్ లో పాల్గొంది. వార్ 2 లో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్‌తో కనిపించనుంది. అలాగే టాక్సిక్ అనే కన్నడ పాన్ ఇండియా సినిమాలో యష్‌తో నటిస్తోంది. మరి ఈ సినిమాలు అమ్మడికి ఏ స్థాయిలో విజయాలను అందిస్తాయో చూడాలి.



# విషయం ఏదైనా గళం విప్పాలి

'విషయం ఏదైనా గళం విప్పాలి' అని ప్రముఖ సినీనటుడు ప్రకాష్ రాజ్ అన్నారు. ప్రభుత్వ విధి విధానాలపై 'ఎక్స్' వేదికగా తన గళాన్ని ప్రకాష్ రాజ్ వినిపిస్తూనే ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ" ప్రభుత్వం ఏదైనా సరే.. చర్చలను అణచివేస్తుంది. మరో విషయం ఏమిటంటే.. ఒక విషయంపై మాట్లాడాలా ? లేదా అనేది నటీనటులపైనే ఆధారపడి ఉంటుంది. సినిమాల మేకింగ్ విషయంలో వారికంటూ ఒక అవగాహన ఉండాలి. ఆ సినిమాను విడుదల చేయడానికి కూడా పోరాటం చేయాల్సి ఉంటుంది. నిజం చెప్పాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు ఎందుకు మాట్లాడరంటే.. ఇండస్ట్రీలోని సగం మంది నటీనటులు అమ్ముడుపోయారు. మరికొంతమందికి మాట్లాడే ధైర్యం లేదు. నా మిత్రుడు ఒకరు ఇదే విషయాన్ని చెబుతూ ఏమన్నారంటే 'ప్రకాశ్ రాజ్ నీకు ధైర్యం ఉంది. నువ్వు మాట్లాడగలుగుతున్నావు. కానీ నాకు అంత ధైర్యం లేదు' అన్నాడు. అతడి పరిస్థితి నేను అర్థం చేసుకోగలను. కానీ ఒక్క విషయాన్ని చెప్పగలను. నేరాలు చేసిన వారినైనా చరిత్ర వదిలేస్తుందేమో కానీ, మౌనంగా కూర్చున్నవారిని మాత్రం విడిచిపెట్టదు. ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిందే " అని ప్రకాష్ రాజ్ పేర్కొన్నారు. బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడంపై ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. "నేను ఏదైనా సూటిగా మాట్లాడతాను. రాజకీయ విషయాలపై నా అభిప్రాయాన్ని ఎప్పటికప్పుడు బయటపెడుతుంటా. ఒకవేళ నాతో వర్క్ చేస్తే.. భవిష్యత్తులో తమకు సమస్యలు వస్తాయని వారు భావించి ఉండొచ్చు. అందుకే నాకు అవకాశాలు తగ్గాయి. ఇలాంటి పరిస్థితులు చూసిన తర్వాతే.. విషయం ఏదైనా గళం విప్పాలనే భావన నాకు కలిగింది" అని వివరించారు.

# ప్రతినాయకుడిగా సుహాస్

ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్‌గా 'మండాడి' అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను నిర్మిస్తు న్నారు. 'సెల్ఫీ' సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రంలో తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ కోలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్న ఈ చిత్రాన్ని అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నారు. ఇటీవల టైటిల్, సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు తాజాగా సుహాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని 'సునామీ రైడర్స్' బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టు కుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడు పుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించ నున్నారు. గత సినిమాలతో పోలిస్తే సుహాస్ పోషిస్తున్న పాత్ర ప్రేక్షకులను కచ్చితంగా సర్‌ప్రైజ్ చేస్తుంది. గతంలో ఎన్నడూ కనిపించని రీతిలో ఆయన ఈ సినిమాలో కనిపించబోతున్నారు. సత్యరాజ్, రవీంద్ర విజరు, అచ్యుత్ కుమార్ వంటి అద్భుత నటులు కూడా ఇందులో కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# చిన్న థియేటర్లు నిర్మిద్దాం

'చిన్న థియేటర్లు నిర్మించుకోవటం ద్వారానే సినిమా రంగాన్ని బతికించుకోగలం. వ్యాపార ధృక్పథంతో కాకుండా సినిమా రంగాన్ని బతికించుకోవాలనే తపనతో ఎన్నో ఏళ్లుగా ఇలాంటి కృషిచేస్తున్నాను. నగరాలు, పట్టణాల నడిబొడ్డున ఉన్న థియేటర్లు వ్యాపార సము దాయాలుగాను, కళ్యాణ మండపాలుగా మారిపోతున్నాయి. జనాభా విస్తరణకు అనుగుణంగా అందరికీ అందుబాటులో ఉండేలా చిన్న థియేటర్లు లేవు. నిర్మితం కావాలి. ఇప్పటికైనా సినీరంగ పెద్దలు ఈ విషయమై శ్రద్ధ తీసుకుని కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నా' అని బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీరంగ ప్రముఖులు బల్వంత్‌సింగ్ కోరారు. ముంబైలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్‌లో బాలీవుడ్ సూపర్ స్టార్స్ అమీర్‌ఖాన్, షారూక్‌ఖాన్ కూడా మాట్లాడుతూ 'థియేటర్లు పెంచుకోకపోతే సినిమారంగం మెల్లగా చచ్చుపడిపోవడం ఖాయం..సూపర్‌డూపర్ హిట్టయిన సినిమాలను సైతం మన దేశ జనాభాలో రెండు శాతం మంది మాత్రమే చూస్తున్నారు. ప్రేక్షకులకు థియేటర్లు అందుబాటులో లేకపోవటమే కారణం' అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. తాజాగా బల్వంత్‌సింగ్ వారి ప్రసంగాన్ని స్వాగతిస్తూ తాను కూడా సినిమా పరిశ్రమ బాగుపడాలనే సదాశయంతో పనిచేస్తున్నానని వివరించారు.